సత్యానుభూతి

ద్వితీయ భాగము

81.48
SRI

పాటూరు శ్రీనివాసులు

్యానుభూతి

తీయ భాగము

)

27/2-82
624
478
R07

18
I

రు శ్రీనివాసులు

సర్వస్వా
బా లా జీ
నెల్లూరు

సత్యానుభూతి

ద్వితీయ భాగము

CC MI 6198

2
473 11 L
ROP

శ్రీ రామకృష్ణ సోదరుండగు

శ్రీనివాసునిచే రచియింపంబడినది

సర్వస్వామ్యములు గ్రంథకర్తవి

బాలాజీ నగర్

నెల్లూరు - 2

Rs. 6-00

సం|గప

1.

2.

3,

4,

5.

అను

లోని

ఆయన

ఆయన

దులన

2, కర

వివరి

విజ్ఞప్తి

సత్యానుభూతి, అను నీ సంపుటము సర్వవేదాంత సిద్ధాంత సంగ్రహరూపమైనది.

ఇందు

1. నియామకదర్శనము [నియామకుఁడు]
2. తత్త్వదర్శనము
3. అనుష్ఠానదర్శనము
4. అనుభూతిదర్శనము [సహజనిష్ఠాప్రబుద్ధగీతలు]
5. పరమార్థదర్శనము

అను ఐదు దర్శనములును, అంతర్దృష్టి లేక సత్యపథము అను అనుబంధ గ్రంథమును చేర్చబడియున్నవి. ఈ సంపుటము లోని మొదటి దర్శనములో పరమేశ్వరుఁడొక డున్నాఁడనియును ఆయనయే జగన్నియంత యనియును. జీవకర్మానుగుణ్యముగా ఆయనయే జీవులకు దేహేంద్రియమనఃప్రాణములను సుఖదుఃఖా దులను కల్పించుచున్నాఁడనియును, నిరూపించబడినది.

రెండవదియగు తత్త్వదర్శనమందు 1. ధర్మతత్త్వము 2. కర్మతత్త్వము 3. ఈశతత్త్వము 4. ఆత్మతత్త్వము చక్కఁగా వివరింపబడినవి.

మూడవది అనుష్ఠానదర్శనము. దీనియందు గల పదునెనిమిది ప్రకరణములలో మోక్షకామికివలసిన అనుష్ఠానమంతయు వివరముగా పేర్కొనబడినది.

నాల్గవదియగు అనుభూతిదర్శనము నందు జ్ఞానసాధనక్రమమంతయు చక్కగా వివరించబడిజ్ఞాని యొక్క యనుభవము వివరించబడినది. చెప్పవలసినదంతయు చెప్పిన పిమ్మట జ్ఞానావసిద్ధించిన మాయావిమోహితుడగువానికి తత్త్వముయొక్క వావమునువరమార్ధదర్శనమునందు పేర్కొనబడినది. ఈ గ్రంథమును శ్రద్ధాసక్తులతో చదివి అన్వయించుకొన్నవానికి, వేదాంతసంబంధములగు నెట్టిసంశయములును ఉండనేరవు

గ్రంథమంతయు ఒకటిగా ప్రకటించుటవలన పాఠకులకు భారముగ తోచునను తలంపుతో రెండు భాగములుగాజేర్చి— మొదటిరెండు దర్శనములను ఒక భాగముగాను కడపటి మూడు దర్శనములను రెండవ భాగముగాను విభజించి పాఠకులకు అందించుచున్నాము,

ఇట్లు

ప్రకాశకులు

16 - 8 - 1979

నిమిది
వరము

నక్రము
భవము
జ్ఞానా
వా
రమును
ంథము

కులకు
—
మూడు
కులకు

[illegible]

ఓం

ఆచార్యేభ్యోనమః

ఆచార్యధ్యానమ్

శ్లో॥ సృష్ట్వా పద్మభవం తస్మై వేదాన్ యో ప్రహిణోతి తం।
నారాయణం శరణమహం ప్రపద్యే పురుషోత్తమమ్.

పద్మాసనం పద్మయోనిం వాణీశంచ చతుర్ముఖం
పితరంచ వసిష్ఠస్య నౌమి నారాయణాత్మజమ్.

వసిష్ఠం శిష్టచరితం బ్రహ్మవిద్యా ప్రవర్తకమ్
వాసిష్ఠకృతికర్తారం నౌమి తం బ్రహ్మవంశజమ్.

పుత్రపౌత్రౌ వసిష్ఠస్య ద్వౌ తౌ శక్తిపరాశరౌ
తేజస్వినౌ మహాప్రాజ్ఞౌ నౌమి తాపసపుంగవౌ.

విష్ణోరంశేన సంభూతం వేదశాస్త్రవిభాగినం
బ్రహ్మసూత్రకృతాచార్యం పారాశర్యం నమామ్యహమ్.

మమతాహంకృతేర్ముక్తం నిత్యజ్ఞాన సమాధినం
వ్యాసపుత్రం మహామౌనిం నౌమి తం శుకయోగినమ్.

శుకయోగీంద్రసచ్ఛిష్యం శ్రుతితాత్పర్యవేదినం
గౌడపాదమహంవందే కారికాగ్రంథకారకమ్.

శిష్యంచ గౌడపాదస్య శంకరార్యస్య దేశికం
యోగనిష్ఠాగరిష్ఠంతం గోవిందార్యయతిం భజే.

శ్రుతిపారగమాచార్యం సూత్రతాత్పర్యవేదినం
భాష్యకార మహంవందే శంకరార్యం జగద్గురుమ్.

పద్మపాదం గిరిం హస్తామలకంచ సురేశ్వరం,
తోటకంసద్గురూనన్యాన్ హృదయే సంస్మరామ్యహమ్.

ఇత్యాచార్యపదాంభోజ ధ్యాన మజ్ఞాన మోచకం
కృతవాన్ శ్రీనివాసోఽసౌ దశశ్లోకైశ్చ సమ్మితమ్.

ఇత్యాచార్య ధ్యానమ్

శ్రీరామకృష్ణస్య సోదరేణ శ్రీనివాసేన

విరచితమ్

ఓం

శ్రీ రామచంద్ర పరబ్రహ్మణేనమః

ఇష్టదేవతా ధ్యానమ్

శ్లో॥ దేహాత్ పూర్వం పరంతద్వత్ జీవోఽ స్తీతిసనాతనః
సత్యస్యానుభవంరామ! స్ఫురణంకురు మే హృది.

ఓరఘువంశశ్రేష్ఠా! శరీరోత్పత్తికి ముందును వెనుకను సనాతనుఁడగు జీవుఁడొకఁడు కలఁడనెడి సత్యముయొక్క అనుభవమును నా హృదయమున స్ఫురింపఁ జేయుము.

కామకర్మావృతో జీవో నయేత్ దేహాంతర స్థితి
సత్యస్యానుభవం రామ! స్ఫురణం కురు మే హృది

ఓ కౌసల్యాతనయా! కామకర్మములచే నావరింపఁబడిన జీవుఁడు దేహాంతరమును బొందుననెడి సత్యముయొక్క అనుభవమును నాహృదయమున స్ఫురింపఁ జేయుము.

జీవస్య సుఖదుఃఖానాం తృష్ణైవేతిహి కారణం
సత్యసా నుభవం రామ! స్ఫురణం కురు మే హృది.

ఓసీతాప ! జీవునియొక్క సుఖదుఃఖములకు ఆశయే కారణమనెడి సత్యముయొక్క అనుభవమును నాహృదయమున స్ఫురింపఁ జేయుము.

తృష్ణాది బంధనిర్ముక్తో నిర్లిప్త స్సభ వేదితి
సత్యస్యానుభవం రామ! స్ఫురణం కురు మే హృది,

ఓ లక్ష్మణానుజా! తృష్ణాది బంధములనుండి విముక్తిం బొందినవాఁడే నిర్లిప్తుఁడగుచున్నాఁడనెడి సత్యముయొక్క అనుభవమును నా హృదయమున స్ఫురింపఁ జేయుము.

నిర్లిప్తస్య భవేత్ తృప్తిః నిత్యతృప్తో సుఖీత్యతి
సత్యస్యానుభవం రామ! స్ఫురణం కురు మే హృది.

ఓ దశరథనందనా! నిర్లిప్తుఁడగువానికి తృప్తి గలుగుననియును నిత్యతృప్తుఁడే సుఖియగుననియును వాస్తవికానుభవమును నా హృదయమున స్ఫురింపఁజేయుము.

అస్తి సర్వేశ్వరో హ్యేకో జనానాం హృదయేష్వితి
సత్యస్యానుభవం రామ! స్ఫురణం కురు మే హృది.

ఓ రామభద్రా! అందఱి హృదయములయందును, సర్వేశ్వరుఁ డొకఁడు గలఁడనెడి సత్యముయొక్క అనుభవమును నా హృదయమున స్ఫురింపఁ జేయుము.

హృదిస్థానే తో దేవో ప్రచోదయతి మామితి
సత్యస్యానుభవంరామ! స్ఫురణం కురు మే హృది.

ఓ ఆర్తత్రాణ పరాయణా! నా హృదయమందున్న దేవుఁడే నన్ను సుఖదుఃఖములయందు ప్రేరించుచున్నాఁడనెడి సత్యముయొక్క అనుభవమును నా హృదయమున స్ఫురింపఁ జేయుము.

మాయయావృత జీవస్య తారకో భగవానితి
సత్యస్యానుభవంరామ! స్ఫురణం కురు మే హృది.

ఓ రావణాంతకా మాయచే నావరింపఁబడియున్న జీవు నుద్ధరించువాఁడు భగవంతుఁడే యను సత్యముయొక్క అమభవమును నా హృదయమున స్ఫురింపఁజేయుము.

జ్ఞానా దేవతు కైవల్య మితి శ్రుత్యుదిత క్రమే
సత్యస్యానుభవం రామ! స్ఫురణం కురు మే హృది.

ఓ పట్టాభిరామా! జ్ఞానముచేతనే మోక్షమని శ్రుతిప్రతిపాదించెడి కమమున సత్యముయొక్క అనుభవమును నా హృదయమున స్ఫురింపఁ యుము.

ద్రష్టుశ్చాన్య ద్భవేత్ దృశ్యం దృశ్యత్వాత్ ఘటవత్త్వితి
సత్యస్యానుభవం రామ! స్ఫురణం కురు మే హృది.

ఓ రవివంశతేజా! ఘటద్రష్ట ఘటముకంటె భిన్నమైనట్లు దృశ్యము ద్రష్టకంటెను వేఱనెడి సత్యముయొక్క అనుభవమును నా హృదయమున స్ఫురింపఁజేయుము.

జాగ్రదాది ష్వనుస్యూతో జ్ఞాతైవాఽఽత్మాభవేదితి
సత్యస్యానుభవం రామ! స్ఫురణం కురు మే హృది.

ఓ రాఘవా! జాగ్రదాద్యవస్థల మూడింటియందును సమానముగ వ్యాపించియున్న జ్ఞాతయే ఆత్మయనెడి సత్యముయొక్క అనుభవమును నా హృదయమున స్ఫురింపఁజేయుము.

ఇచ్ఛా జ్ఞానం సుఖం దుఃఖం నేతి ధర్మాశ్చిదాత్మనః
సత్యస్యానుభవం రామ! స్ఫురణం కురు మే హృది.

ఓ. దనుజమర్దనా! ఇచ్ఛా, జ్ఞానము, సుఖము, దుఃఖము అనునివి ఆత్మ ధర్మములు కావనెడి సత్యముయొక్క అనుభవమును నా హృదయమున స్ఫురింపఁజేయుము.

నాహంకర్తా నైవభోక్తా సుఖదుఃఖే నమేస్త్వితి
సత్యస్యానుభవం రామ! స్ఫురణం కురు మే హృది.

ఓ దయామయా! నేనుకర్తనుగాను నేనుభోక్తనుగాను సుఖదుఃఖములు నాకు లేవు అనెడి సత్యముయొక్క అనుభవమును నా హృదయమున స్ఫురింపఁజేయుము.

నాహం దేహో నచప్రాణో నైవాహంకృతి ధీరితి
సత్యస్యానుభవం రామ! స్ఫురణం కురు మే హృది.

ఓ దాశరథీ! నేను దేహమునుకాను, ప్రాణములుకాను, అహంకారముకాను, బుద్ధికాను అనెడి సత్యముయొక్క అనుభవమును నా హృదయమున స్ఫురింపఁజేయుము.

జన్మమృత్యు జరారోగాః నమే దేహస్యసన్త్వితి
సత్యస్యానుభవం రామ! స్ఫురణం కురు మే హృది.

ఓ కోదండపాణీ! జననమరణములు జరారోగములు దేహమునకు కలవు గాని నాకు లేవనెడి సత్యముయొక్క అనుభవమును నాహృదయమున స్ఫురింపఁజేయుము.

తత్త్వమస్యాదిభి ర్వాక్యై రద్వైతం బుధ్యతేత్వితి
సత్యస్యానుభవం రామ! స్ఫురణం కురు మే హృది.

ఓ కాకుత్సకులతిలకా! తత్త్వమస్యాది వాక్యములవలన అద్వైతమే తెలియఁబడుచున్నదనెడి సత్యముయొక్క అనుభవమును నా హృదయమున స్ఫురింపఁజేయుము.

జీవేశ్వర జగద్భేదా స్త్వవిద్యాకల్పిత ఇతి
సత్యస్యానుభవం రామ! స్ఫురణం కురు మే హృది,

ఓ నీలవర్ణా! జీవేశ్వర జగత్తు లనెడి భేదము అవిద్యాకల్పితమనెడి సత్యముయొక్క అనుభవమును నా హృదయమున స్ఫురింపఁజేయుము.

బ్రహ్మైవాహం నచాన్యోస్మి జన్మమృత్యూ నమేత్వితి
సత్యస్యానుభవం రామ! స్ఫురణం కురు మే హృది.

ఓ రామచంద్రా! నేను బ్రహ్మమును కాని అన్యయమును కాను జనన మరణములు నాకు లేవు. అనెడి సత్యముయొక్క అనుభవమును నా హృదయమున స్ఫురింపఁజేయుము.

శ్రీనివాసకృతం స్తోత్రం రామానుగ్రహసాధనం
యఃపఠేత్సతతం భక్త్యా తత్త్వజ్ఞస్స భవేన్నరః.

శ్రీరామకృష్ణ సోదరుఁడగు శ్రీనివాసునిచే రచియింపఁబడిన ఈ స్తోత్రము దశరథరాముని యనుగ్రహమును సంపాదించుకొనుటకు ఒక ఉపకరణమువంటిది. దీనిని భక్తితో పఠించువాఁడు (నిశ్చయముగా) తత్త్వజ్ఞుఁడగుచున్నాఁడు.

ఇష్టదేవతా ధ్యానమ్

సమాప్తము

ఓం తత్సత్.

1.

2.

3.

స త్యా ను భూ తి

విషయసూచిక :

1. అనుష్ఠాన దర్శనము
2. అనుభూతి దర్శనము
సహజనిష్ఠా ప్రబుద్ధగీతలు
3. పరమార్థ దర్శనము

ఓం తత్సత్

టించిన
నాకు
కృష్ణయ
సూర్య
ప్రిన్స

స్వగృ
పెద్దల
సంపన్న

మును
అధ్యా
ఉదా

తాన

ప రి చ య ము

అనుష్ఠానదర్శనమను ఈ గ్రంథమును ముద్రించి ప్రకటించిన చి॥ పాటూరు నాగభూషణం (M. A, D. H. M.) నాకు సోదరుఁడును గురువును అయిన కీ॥ శే॥ పాటూరు రామకృష్ణయ్యగారి కుమారుడు. హైదరాబాదులో డాక్టరు జయసూర్యా గవర్నమెంటు హోమియోపతిక్ మెడికల్ కాలేజీలో ప్రిన్సిపాలుగా పనిచేయుచున్నారు.

హైదరాబాదులో అశోకనగరులోని 'క్షీరోదజ' ఈయన స్వగృహము. ఆస్తికుఁడు. పారమార్థిక చింతన గలవాఁడు. పెద్దలయందు గురుభావము గలవాఁడు. అమానిత్వాది గుణసంపన్నుఁడు.

తండ్రిగారి స్వవిరచితమైన వేదాంతపంచదశి సారసంగ్రహమును, ముద్రింపించి ప్రకటించి వెలుగులోనికి తెచ్చి తనకుగల ఆధ్యాత్మిక చింతనాసక్తికిని, పితృభక్తికిని నిదర్శనముగా నిలిచిన ఉదాత్తగుణశోభితుఁడు.

ఈ చిరంజీవికి పరమేశ్వరుండ చిరకాలములోనే సత్సంతానమొసంగి ఆయురారోగ్యైశ్వర్యముల ప్రసాదించునుగాక!

శ్రేయోభిలాషి,

గ్రంథకర్త.

25-9-1976.

1.
2.
3.
4.
5.
6.
7.
8.
9.
10.
11.
12.
13.
14.
15.
16.
17.
18.

అనుష్ఠాన దర్శనము

విషయసూచిక

	హృదయ నివేదనము	1—7
	ఉపోద్ఘాతము	8—10
1.	విజ్ఞాన నిష్ఠాప్రకరణము	11—13
2.	వివేక నిష్ఠాప్రకరణము	14—16
3.	అకర్తృత్వ నిష్ఠాప్రకరణము	17—18
4.	భావ నిష్ఠాప్రకరణము	19—20
5.	శాంతి నిష్ఠాప్రకరణము	21—24
6.	తృప్తి నిష్ఠాప్రకరణము	25—27
7.	విషయవైతృష్ణ్య నిష్ఠాప్రకరణము	28—30
8.	కర్మ నిష్ఠాప్రకరణము	31—34
9.	సాధు నిష్ఠాప్రకరణము	35—39
10.	సన్నిష్ఠాప్రకరణము	40—42
11.	మనో నిష్ఠాప్రకరణము	43—46
12.	ద్వైప నిష్ఠాప్రకరణము	47—57
13.	పరమార్థ నిష్ఠాప్రకరణము	58—61
14.	తత్త్వ నిష్ఠాప్రకరణము	62—68
15.	జ్ఞాన నిష్ఠాప్రకరణము	69—76
16.	ఆత్మ నిష్ఠాప్రకరణము	77—79
17.	సహజ నిష్ఠాప్రకరణము	80—81
18.	అనుభూతి నిష్ఠాప్రకరణము	82—85

ఓం.

అనుష్ఠాన దర్శనము
హృదయ నివేదనము

సదమలగుణగణ్యా
జానకీరమణ
హృదయపీఠమువీడి
కదలకుమోయి. 1

అజ్ఞానతమమున
న్నావరించినది
ప్రజ్ఞానఘనుఁడ! నే
పతితుండనైతి. 2

చెడిపోపనున్నది
చెనటినామనము
పెడదారిబట్టింది
విడిచి నీపదము. 3

కననైన, విననైన
మనసులో నిన్ను
అనుకోననైనను
మనసురాదోయి. 4

అనుష్ఠాన దర్శనము

మోహాంధకారంబు
ముసిరెనామదిని
ఓ హృదయేశ్వరా!
యెందుంటివోయి. 5

విసికివేసారితి
విషయ వాంఛలను
అసిధారవ్రతమయ్యె
నవని నా బ్రతుకు 6

కనికరించుము స్వామి
కరుణాసముద్ర!
మనసులో మనసువై
మసలుము దేవ! 7

ఎదవీడి నీవెందు
యేఁగకుమయ్యా
మది జేరనున్నవి
మదమత్సరములు. 8

అలముకొన్నవి మది
మలినవాసనలు
తొలగించు మార్గంబు
దోపదు నేడు. 9

హృదయ నివేదనము

నలిననేత్రుఁడ! రమ్ము
నాదుచిత్తమున
వెలిగింపుమోయి నీ
వెలుగులో వెలుఁగు. 10

హృదయ పీఠమునందు
యున్నచో నీవు
ఎదకెల్ల వెలుగయి
ముదముగూర్చెదవు. 11

నీదగు తేజంబు
నిండినచోట
ఓ దయామయ! లేవు
మోదఖేదములు. 12

దేవ! నామది నీ వ
ధిష్ఠించువఱకు
భావింపనేరదు
భావము నిన్ను. 13

దూరంబు సేయకు
నేరమెంచినను
కారుణ్యామయదృష్టి
గావుమా తండ్రి! 14

నీవులేని మనంబు
నిగమగోచరుఁడ!
తావిలేని సుమంబు
కోవలోఁజేరు. 15

నీవున్న చోమది
నీదువిస్ఫూర్తి
భావంబులోపల
భాసించుచుండు. 16

భావింపనేరదు
పరము నామనము
భావవిదూర! భా
వమున నీవుండ. 17

మనసు నీచేతిలో
మసలినగాని
కనిపింప దీభవ
మునకు నంతంబు. 18

సర్వజ్ఞుఁడవు నీవు
సర్వేశ్వరుఁడవు
సర్వసముండవు
సర్వాంతరుఁడవు. 19

సర్వజగత్సృష్టి
సంహారములను
సర్వకారణ! నీవు
నిర్వహించెదవు. 20

నీదు శాసనమున
నిఖిలలోకములు
పాదుదప్పిచరింప
బడవు యెన్నఁడును. 21

ఇంద్రాదులకును బ్ర
హ్మాదులకైన
నీదు శాసనమును
కాదనరాదు. 22

ధీమనః ప్రాణముల్
దేహేంద్రియములు
నీ మహాశాసన
నియతి చరించు. 23

సర్వభూతంబుల
స్వాంతంబులందు
సర్వేశ! నీవుండి
శాసింతువోయి. 24

సారవిహీన సం
సారము దాటు
నీరజాతాక్ష! నీ
నియతి కావలయు, 25

శాసింపుమోయి యో
శాసనకర్త!
భాసింప నామనః
పంకేరుహంబు. 26

నిన్నుఁ జింతింపంగ
నీరూపుఁ గనఁగ
సన్నుతశీల! నన్
శాసింపుమోయి. 27

నాది నేననెడియ
నాదియౌ భ్రమల
ఛేదించి నామనః
ఖేదమ్ముఁ బాపు. 28

నిరతంబు నామది
నిలిచియో దేవ!
పరతత్త్వ సాధనా
పరుఁ జేయు నన్ను. 29

నేనె నీవయి నీవె
　　నేనయి వెలుఁగ
జ్ఞాన ప్రబోధ మెు
　　సంగుమో దేవ! 30

శ్రీనివాసువి మనో
　　సీమవసించి
భానువంశజ! మనో
　　వాంఛితమిమ్ము. 31

ఇదె శ్రీనివాసుని
　　యీప్సితార్థంబు
హృదయ నియంత! నీ
　　కిదె నివేదనము. 32

హృదయ నివేదనము సమాప్తము.
శ్రీ రామకృష్ణ సోదరుఁడగు
శ్రీనివాసునిచే రచియింపఁబడినది.

ఓం.

శ్రీరామాయ నమః.

అనుష్ఠాన దర్శనము

ఉపోద్ఘాతము

శ్రీరామచంద్రు నా
శ్రితజనరక్షు
కారుణ్యనిధిని శ్రీ
కరుమదిదలఁచి. 1

సర్వజ్ఞు శంకరు
సంస్మరించిమది
నిర్విఘ్నముగ కృతి
నెరవేఱుకొఱకు. 2

శ్రీరామకృష్ణుని
చిదుపదేశకుని
సూరిజనస్తుత్యు
సోదరుఁ దలఁచి. 3

వైదికాచార సం
పన్నులకఖిల
వేదాంతవిదులకు
వినతులొనర్చి. 4

తత్త్వదర్శనమందు
తత్త్వార్థికోటకు
తత్త్వమెల్లను జెప్పి
తత్జ్ఞులు మెచ్చ. ౫

ఆస్తికత్వంబు స
దాచారపరత
శాస్త్ర విశ్వాసంబు
సద్ధర్మనిరతి. ౬

ఆచార్య గురుదేవ
తాతిథిపూజ
లాచరించుటగల
యట్టి యార్యునకు. ౭

సాధనకోటకను
స్థాన దర్శనము
సాధనానుష్ఠాన
బోధరూపకము. ౮

విరచింతు నేడు వి
వేకులకిదియ
పరవస్తు సిద్ధికి
బాటయౌనరయ.

మునుముందు తత్త్వ ద
ర్శనమందు బుద్ధి
కొనిపి తత్త్వంబును
మనసులో నిలిపి. 10

కొనియనుష్ఠాన ద
ర్శనము నూతగను
మనసును తత్త్వసా
ధనలతో నింపి. 11

విసువకనుష్ఠింప
వివిధ సాధనల
వసద్భృశమైన బ్ర
హ్మాను భూతియగు. 12

సాధకుఁడీ రహ
స్యం బెంచి; మదిని
బోధసాధనలచే
బూరింపవలయు. 13

తత్త్వజిజ్ఞాసువుల్
దర్శనద్వయిని
తత్త్వానుభూతికై
తలఁదాల్తు గాక. 14

ఓం.

అనుష్ఠాన దర్శనము

1 విజ్ఞాన నిష్ఠాప్రకరణము

ఇంద్రియేచ్ఛలనున్న
　　నెవ్వానికైన
ధీంద్రియంబులు పరా
　　ధీనములగును. 1

ధీమనంబులు పరా
　　ధీనములైన
నే మనుజుండైన
　　విడుమలబొందు. 2

ధీమానసముల కిం
　　ద్రియములకెన్న
నేమాత్రమును స్వేచ్ఛ
　　నివ్వంగరాదు. 3

కామరోషాదులు
　　గల మానవునకు
ధీమానసములు స్వా
　　ధీనముల్ గావు. 4

● మస్థాన దర్శనము

మనసు స్వస్థతఁదప్పు
    మమతలఁజిక్కు
మనుజుఁ డింద్రియముల
    మరలింపకున్న. ౫

మమత లెచ్చటనుండు
    మనముందునచట
మమతలడంగిన
    మనసుస్వ మగు. 6

మనమింద్రియేచ్ఛల
    జనకుండెకాని
మనసు స్వస్థతనుండు
    మమతలడంగు 7

తలఁపులు మదినుండి
    దొలగింపఁబడిన
దొలఁగును నింద్రియే
    చ్ఛలు దమరయంత. 8

మనసు స్వస్థతమున్న
    మనుజుఁడొక్కండె
తనకలరూపును
    గననర్హుఁడగును. ౯

స్వస్థచిత్తంబొందె
సౌఖ్యదాయకము
స్వస్థుఁడుగాదేని
సౌఖ్యంబులేదు. 10

చిత్తంపు స్వాస్థ్యంబు
చెడకుండబుధుఁడు
చిత్తసంరక్షణ
చేయంగవలయు. 11

జ్ఞాననిష్ఠనుదీవి
శ్రీనివాసుండు
మానవులందఱి
మంచికై పలికె. 12

జ్ఞాననిష్ఠాప్రకరణము సమాప్తము.

శ్రీ రామకృష్ణ సోదరుఁడగు
శ్రీనివాసునిచే రచియింపఁబడినది.

శ్రీరామాయ నమః.

అనుష్ఠాన దర్శనము

2. వివేక నిష్ఠా ప్రకరణము

తన్ను గెల్చుకొనుట
కన్న నెన్నంగ
మిన్నయౌ కార్యంబు
మేదిని లేదు. 1

పంచేంద్రియమ్ముల
వంచింపఁబడక
సంచరించుటయొండె
సరియైనదారి. 2

ఆత్మోద్ధరణ మా
మోఘము జ్ఞాన
మాత్మవేత్తలలోన
నది ప్రకాశించు. 3

కర్మలబు వి
ర్మలమ్మగును
ధర్మబద్ధంబైన
తనకు లోబడును. 4

సర్వభూతములను
సమదృష్టిఁజూడ
సర్వేశ్వరుడు మెచ్చు
సమకూర్చు శుభము. ౫

ఈశ్వరుండీలేని
దెద్దియు లేదు
శాశ్వతానంద ప్ర
సాదకుఁడతఁడు, ౬

ఉల్లమందున భక్తి
యును నార్జవంబు
యుల్లసిల్లిన నీశుఁ
డుండు నచ్చోటు. ౭

ఆర్జవభక్తుల
యందే యొకటిఁ వి
వర్జితమైన నీ
శ్వరుఁడుగన్పడుఁడు. ౮

సాకల్యముగ దృష్టి
సారించి వెదుక
నేకాంత భక్తున
కీశుండుదొరకు. ౯

దేవతార్చన; మను
దినము సేయుఁగ
భావ మీశ్వరునకు
పరతంత్రమగును. 10

పురుష ప్రయత్నంబు
పరమేశు కృపయు
పరిపూర్ణమైననే
బంధమ్ముదొలఁగు. 11

ఇది వివేకము; నిష్ఠ
హృదయ భద్రతకు
సుధయని శ్రీనివా
సుఁడు జెప్పెదీని. 12

వివేక నిష్ఠాప్రకరణము సమాప్తము.

శ్రీ రామకృష్ణ సోదరుఁడగు
శ్రీనివాసునిచే రచియింపఁబడినది.

ఓం.

అనుష్ఠాన దర్శనము

3. అకర్తృత్వనిష్ఠా ప్రకరణము

సర్వభూతములకు
శాసకుండొకఁడు
సర్వాంతరుండయి
జగతిలోఁగలఁడు. 1

శాసన బద్ధమీ
సర్వ; మీశుండు
శాసించి నట్టుల
భాసించుచుండు. 2

నరులు సేయంగనె
వ్వరు? నీశునాజ్ఞ
జరుగుచున్నది వి
శ్వమున సర్వంబు. 3

వినుము; కుతారపా
ణి నిలోలునీశు
డనయమ్మును కుతార
మునుబోలునరుఁడు. 4

పురుష పుంగవునకు
పరశువు మాడ్కి
నరుఁడు సాధనమగు
పరమేశ్వరునకు. 5

పరశువుంబట్టిన
పురుషునియట్లు
పరమేశ్వరుఁడె కర్త
నరుఁడుగాఁడెన్న. 6

కర్త నేననుకొన్న
గలుగు క్లేశంబు
కర్త యీశ్వరుఁడని
కనుగొన్న తొలఁగు. 7

మానసిక క్లేశ
మాలిన్యమతుల
కీనిష్ఠ తగుననె
శ్రీనివాసుండు. 8

అకర్తృత్వ నిష్ఠాప్రకరణము సమాప్తము
శ్రీరామకృష్ణ సోదరుఁడగు
శ్రీనివాసునిచే రచియింపఁబడినది.

శ్రీరామాయ నమః.

అనుష్ఠాన దర్శనము

4. భావనిష్ఠా ప్రకరణము

మనమున సంకల్ప
మును వికల్పంబు
తనయంత దోచును
తనయంత నడఁగు. 1

జలబుద్బుదములట్లు
జనియించి యడఁగు
తలఁపు లీశ ప్రేరి
తము లస్థిరములు. 2

తలఁపుల తనవిగా
తలపోసెవేని
కలుగు క్లేశములుని
ర్మలునకునైన. 3

భావాస్థిరత్వంబు
భావించి నరుఁడు
భావములకు పర
వశుఁడు గారాదు. 4

జనియింప; నశియింప
సంకల వితతి
మనుజుఁడు త దిగా
దనిద్రోయనగును. 5

తలపుల కెల్లను
దాసీన బుద్ధి
తొలఁగి చరించుటే
దొడ్డతనంబు. 6

తలఁపు లుత్పన్న మౌ
స్థలమున దృష్టి
నిలిపిన; తలఁపుల
కలియదు మనసు. 7

తలఁపులం జిక్కక
మెలఁగెడి నరుఁడు
కలతఁ జెందఁడు క్లేశ
ములబొందఁ డెపుడు. 8

భావా స్థిరత్వంబు
భావించు కొఱకు
భావనిష్ఠను శ్రీని
వాసుండు బలికె. 9

భావనిష్ఠా ప్రకరణము సమాప్తము
శ్రీ రామకృష్ణ సోదరుఁడగు శ్రీనివాసునిచే
రచియింపఁబడినది.

ఓం.

శ్రీరామాయ నమః

అనుష్ఠాన దర్శనము

5. శాంతి నిష్ఠాప్రకరణము

ఎయ్యది కానున్న
దయ్యదెట్టులను
నయ్యయి వేళల
నయితీరు నిజము. 1

వినువు రాకృత కర్మ
మున గల్గు ఫలము
లను నెట్టు దప్పించు
కొనలేడు నరుఁడు 2

తొలిమేని కర్మల
ఫలము లీమేన
గలుగుచు నుండును
క్రమము దప్పకను. 3

వలయు నన్నను రావు
వలదన్న బోవు
ఇలలోన సుఖదుఃఖ
ములు వేఱొకైన. 4

సమయమైనను చెట్లు
సుమఫల శోభి
తములైన యటుతమం
తనె వచ్చు నవియ. 5

గడువంగరా నట్టి
కర్మఫలంబు
గుడువక తప్పదు
కోవిదుకైన. 6

తనచేతగానట్టి
పనికినై నరుఁడు
మనమున గుందిన
మంచి లేదందు. 7

వగపున శోషించు
వపువును మనము
వగపులేమి మనంబు
వపువు శోభించు. 8

ఈశునాదేశంబు
నెవఁడు తప్పింప
ఈశునాజ్ఞను ధిక్క
రించువాఁడెవఁడు. 9

వ్యవహార్తనని నరు
 వ్యవహారమున్న
వ్యవహార కర్త యీ
 శ్వరుఁడు నిక్కంబు. 10

కానున్న దెట్టులు
 కాకమానదను
జ్ఞానమున్న నరుండు
 జంకఁ డెన్నఁడును. 11

యేది యెట్టులనైన
 నేమికానున్న
మోద భేదములలో
 మునుగఁడు బుధుఁడు. 12

శాంతి మంతుండగు
 సమదర్శనుండు
స్వాంతమాతనిది ప్ర
 శాంతమైయుండు. 13

పరమ రహస్య మీ
 ప్రాజ్ఞుల పల్కు
పురుషుండు యెదలోన
 బొడిపి గుప్తముగ. 14

కలిమి లేములలోన
కష్ట సుఖముల
కలతనొందకనున్న
దొఁగు క్లేశములు. 15

చిత్త వైకల్యంబు
చేగుందు నరుని
చిత్తశాంతికిఁ జెప్పె
శ్రీనివాసుఁడిటు. 16

శాంతినిష్ఠా ప్రకరణము సమాప్తము
శ్రీ రామకృష్ణ సోదరుఁడగు శ్రీనివాసునిచే
రచియింపఁబడినది.

ఓం.

శ్రీరామాయ నమః

అనుష్ఠాన దర్శనము

6. తృప్తి నిష్ఠాప్రకరణము

ఆశాపరుని దుఃఖ
మావరించెడిని
ఆశావిముక్తుని
కబ్బు సౌఖ్యంబు. 1

కోరికలకు కడు
దూరమైయున్న
నేరదాతని చెంత
జేర దుఃఖంబు. 2

వినుపురుషారంభ
మునవె కోరికలు
తన కనుకూలమౌ
ననుకొనదగదు. 3

చేరకయుండంగ
జేటు విత్తములు
చేరగాబోలియు; వి
ధియధీనములవి. 4

నలినగర్భునకైన
నలినాక్షుకైన
తలవ్రాత దప్పింపఁ
గలవాఁడు లేఁడు. 5

జరుగనున్నదియెట్లు
జరిగియేతీరు;
పరితపించెడివాని
ప్రజ్ఞ నాశమగు. 6

దైవమే గతినిచ్చు
దానబోదునని
భావమందున నెంచు
వాఁడె ప్రాజ్ఞుండు. 7

దొరకున్న పొందుచు
దొరకొనకున్న
దురపిల్లకుండ; ని
ర్భరుఁడౌట యొప్పు. 8

ఉన్నను లేకున్న
నున్నపోలికను
యున్న మానవునకు
పొదవు సంతృప్తి. 9

అనుపమమగు సుఖం
బును గూర్చునట్టి
ఘననిష్ఠ శ్రీనివా
సుని వాక్యయిద్ది. 10

తృప్తి నిష్ఠాప్రకరణము సమాప్తము
శ్రీ రామకృష్ణ సోదరుఁడగు శ్రీనివాసునిచే
రచియింపఁబడినది.

ఓం.

అనుష్ఠాన దర్శనము

7 విషయవైతృష్ణ్య విష్ఠాప్రకరణము

అర్థముల్ దుఃఖదో
పాకరంబులవి
వ్యర్థముల్ నరునకు
వ్యసనహేతువులు. 1

ఏమిటి వైనాశ
మేమి జేసిబుధుఁ
డేమిటదుఃఖంబు
నెఱుఁగ డెన్నఁడును. 2

కామభోగంబుల
గలుగదు మేలు
క్షేమంకరపథంబు
జేర్ప నేరవవి. 3

కామంబులు దొలంగ
గలిగెడి సుఖము
కామభోగంబుల
గలుగ దెన్నటికి. 4

మునులు కాయలు నాకు
లును గాలి నీరు
యనుభవించుట తెలి
యమిచేతనగునె? 5

వెతలఁగూర్చెడివని
విషయకాంతులను
మతిమంతులగు బుధుల్
మది జేరనీరు. 6

విషయములు జొరంగ
వెరవివ్వ మనసు
విషయభారమ్ముచే
విశ్రాంతిగనదు. 7

మనసుకు భారమై
కనుపించువాని
కొనసాగనివ్వమి
మనసు తేలికగు. 8

మనమునకు సుఖంబు
వొనగూడగోరు
జను డింద్రియార్థంబు
లను జేరజనదు. 9

విషయతృష్ణను ద్రుంప
వెతలుండవన్న
ఋషివాక్కులను బల్కె
శ్రీనివాసుఁడిటు. 20

విషయవైతృష్ణ్య నిష్ఠాప్రకరణము
సమాప్తము.

శ్రీరామకృష్ణ సోదరుఁడగు
శ్రీనివాసునిచే రచియింపఁబడినది

ఓం తత్సత్.

ఓం.

శ్రీరామాయ నమః.

అనుష్ఠాన దర్శనము

8 కర్మనిష్ఠాప్రకరణము

చిత్తవిక్షేపంబు
జెడుటఁగర్మలను
చిత్తశుద్ధికిఁ గర్మ
సేయఁగవలయు. 1

కర్మలనఁగ లౌకి
కంబులుగావు
కర్మశబ్దము వైది
కముల కన్వయము. 2

జనకాది పూర్వులు
గనిరి సంసిద్ధి
చనికర్మ మార్గమం
దున పూర్వులట్లు, 3

విధివిహితంబుల
విడువక సేయ
మది విశుద్ధతనొందు
మలినమ్ము వాయు. 4

స్నాన సంధ్యా ద్యను
ష్ఠానాదికమున
మానసమ్మునుబాయు
మలినవాసనలు. 5

క్రమబద్ధములునగు
కాయవాఙ్మన
సములఁగర్మలసేయ
సత్ఫలమబ్బు. 6

కర్మకు నియమంబు
ఘనతరాంగంబు
మర్మమియ్యది దీని
మరువంగరాదు. 7

సత్య శౌచాహింస
శమదమ తపము
లత్యంత ముఖ్యంబు
లన్నికర్మలకు; 8

కర్మాధికారంబు
గలుగు శౌచమున
కర్మకు శౌచమే
ఘనతవొసఁగు. 9

శౌచము వైదికా
చారమూలంబు
శౌచమునకు సదా
చార మర్థంబు, 10

శాస్త్రోక్తముగ సదా
చారము నడుప
శాస్త్రబద్ధున కది
సచ్చీల మొసఁగు. 11

భగవదర్థము జేయు
బడు కర్మకన్యా
మగు కర్మసంసృతి
కగు నంకురంబు. 12

ఈశ్వరార్థము కర్మ
నీడేర్చుటొకటె
శాశ్వతముక్తికి
సరియైన దారి. 13

చేయించు వాఁడీశు
డేయని నమ్మి
చేయ; కర్మఫలంబు
జెందదు నరుని 14

కర్మనిష్ఠనుగల
మర్మమెఱింగి
కర్మల సేయంగ
గలుగు సత్ఫలము. 15

శ్రీనివాసుఁడు రచిం
చిన కర్మనిష్ఠ
మాననీయము మనో
మలినహారంబు. 16

కర్మనిష్ఠా ప్రకరణము
శ్రీరామకృష్ణ సోదరుఁడగు
శ్రీనివాసునిచే రచియింపఁబడినది
ఓం తత్సత్.

ఓం.

శ్రీరామాయ నమః.

అనుష్ఠాన దర్శనము

1. సాధు నిష్ఠాప్రకరణము

మనసు వ్యాపికముల్
మంచి చెడ్డలకు
మనుజుని జీవిత
మున సాధనములు. 1

ఇచ్ఛ జరించెడి
యింద్రియాదికము
రచ్చకెక్కించి ప్ర
రాభూతు జేయు, 2

విచ్చలవిడి జన
నిచ్చిన మనసు
మచ్చునకైనను
మాటను వినదు. 3

మనసు వ్యాపికముల్
మనుజుని మాట
వినకున్న నతనికెం
దును లేదు సుఖము, 4

ఇంద్రియ మనముల
నిచ్చబోసిక
బంధించు వాఁడొందు
పరమ సుఖంబు. 5

వలయు నింద్రియ మనో
వ్యాప్తి నిగ్రహము
ఇలలోన గల మాన
వులకు నందఱకు. 6

సచ్చరిత్రమునందు
సాగిన మదిని
మచ్చికపరు పంగ
వచ్చును బుధుఁడు. 7

శాస్త్రబద్ధంబైన
సాధు జీవితమె
శాస్త్రకర్తల మేటి
సచ్చరిత్రంబు. 8

చేటొనగూర్చు వ్యా
ప్తి కేచ్ఛలంచు
చోటివ్వరవి యెద
జేర సాధుజనము. 9

విధిగ పాటింపంగ
విధి నిషేధముల
నదుపులోనికి వచ్చు
నారింద్రియములు. 10

శాస్త్ర విశ్వాసంబు
సజ్జన సేవ
శాస్త్ర నియమములు
సత్పథాంగములు. 11

శాస్త్రమొక్కటె నరు
శాసింప నేర్చు
శాస్త్రబద్ధునకుండు
శాసనభయము. 12

భయమున్న నరునకే
నియమమబ్బెడిని
నియమబద్ధునకిల
నిలుచును నిష్ఠ. 13

సాధుజీవితమును
సరిదిద్ద నేర్చు
సాధనలెల్లను
శాస్త్రమందుండు. 14

శాస్త్రసంగతినున్న
సాధు పుంగవుఁడు
శాస్త్రబద్ధంబుగా
జరుపు జీవితము. 15

సాధు జీవితమున
సత్త్వంబు; సత్త్వ
సాధనమున గల్గు
శమ దమాదులును. 16

శమదమములు శుద్ధ
సత్త్వసారంబు
శమియించు చిత్తదో
షంబు లీరెంట. 17

శుద్ధ సత్త్వమున; వి
శుద్ధమైయున్న
బుద్ధిరాగాదుల
బద్ధముగాదు. 18

చిత్తదోషములు; న
శించిన సాధు
సత్తము బుద్ధిప్ర
శాంతమై యొప్పు. 19

శాంతిమంతుండైన
సాధు పుంగవుని
స్వాంతమాతనికి వ
శంబయి యుండు. 20

స్వాంతము వశమైన
సాధు పుంగవుఁడు
స్వాతంత్ర్య వీధిలో
సాగిపోనేర్చు. 21

సాధు జీవిత మిటు
స్వాతంత్ర్య వీధి
బోధ సాధనముగా
బొదలుట జేసి. 22

రెచ్చిన మనమును
మచ్చిక పరుప
సచ్చరిత్రులు సేయు
సాధు నిష్ఠలను. 23

పరతత్త్వ సాధనా
పరులకై కోరి
పరమార్థమిటు శ్రీని
వాసుండు బలికె. 24

సాధునిష్ఠాప్రకరణము సమాప్తము

శ్రీ రామకృష్ణ సోదరుఁడగు శ్రీనివాసునిచే
రచియింపఁబడినది.

ఓం.

శ్రీరామాయ నమః

అనుష్ఠాన దరనము

10. సన్నిష్ఠా ప్రకరణము

అదుపు దప్పిన బుద్ధి
చెదరి పోకుండ
నదను తప్పకముందె
యరికట్టవలయు. 1

మనసును నరికట్టి
మునుకొను బుధుఁడు
మనసుపై పెత్తనం
బును జేయనొప్పు. 2

తన పెత్తనము క్రింద
మనముండునటుల
ననునయమున దాని
జను; మందలింప 3

మనసు హ్రాపికముల్
జనినట్టు జనుచు
మనసు నీయదు పున
జనని కారణము 4

గంధరసాదుల
కాంక్షయే మనసు
నింద్రియంబుల వెంట
నేగంగఁ జేయు. 5

వెలివిషయంబులఁ
దొలఁగనాసక్తి
వలఁబడ్డశకునమ్ము
వలెఁజిక్కు మనసు. 6

మనమరిగెడి తెఱం
గును గుఱుతింప
మనమదియున్నచో
టున నెయడంగు. 7

మానసమా! విని
ర్మలముగనుండ
నౌనని గద్దింప
నదివిశుద్ధమగు. 8

మనమున సంకల్ప
మును వికల్పంబు
జనియింప; నదలింప
మనము స్థైనిలుచు. 9

మనమునట్టైనిశ్చ
చననీయకున్న
తనకుఁదానై లోబ
డును నరునకది. 10

మనసెట్టులైనను
తనకులోబడిన
మనుజుఁడు జననేర్చు
మంచిమార్గమున. 11

అదుపుదప్పినబుద్ధి
నదుపులో బెట్టె
సదమల పథముగా
సన్నిష్ఠనిట్లు. 12

శ్రీనివాసుఁడు జెప్పె
చిత్తోపరతికి
మాన్యచరిత్రుల
మహిత మార్గమిది. 13

సన్నిష్ఠాప్రకరణము సమాప్తము
శ్రీరామకృష్ణ సోదరుఁడగు
శ్రీనివాసునిచే రచియింపఁబడినది

ఓం.

శ్రీరామాయ నమః

అనుష్ఠాన దర్శనము

11. మనోనిష్ఠా ప్రకరణము

కలరాఱు గురుశత్రు
వులు డెందమందు
తలఁపులఁగలుషిత
మ్ముల జేయుఖలులు. 1

అరి వర్గమున్నంత
వఱకంతరంగ
మరుగనేరదు సరి
యైన మార్గమున. 2

విడదీసి ప్రజ్ఞను
పెడత్రోవబెట్ట
కడునేర్పుగలవి యీ
కామాదులెన్న. 3

కామంబు క్రోధంబు
గలవాని మనము
క్షేమంకర పథంబు
జేరదెన్నటికి. 4

చెడుదారి జనుచున్న
    చిత్తముప్పురున
కిడులోభ మోహముల్
    కడునిండు దనము 5

మదమత్సరమ్ములు
    మదిబాడుకొన్న
చెదరిపోయినబుద్ధి
    స్థిమితంబు గనదు. 6

దారిదప్పి చరింప
    దలపడ్డమనము
నేరదు సరియైన
    దారిలో జనగ. 7

మనసును వెడదారి
    ననుపు కామాదు
లను రూపుమాపంగ
    మనసు స్వస్థమగు, 8

సంకల్పమును విస
    ర్జన సేయ కామ
మంకురింపదు మది
    నడఁగుతనంత. 9

పటుఁ దోషము లెన్న
ప్రభవించుఁ గ్రోధ
మరయ క్షమాయుక్తి
నదియును బోవును. 10

భూతాస్థిరత్వంబు
బొడగన్న విబుధు
పూతమానసమున
బొలియును మోహంబు. 11

ఆవహిల్లును మోహ
మజ్ఞానమునను
భావసుధర్మంబు
బాయునది తెలుసు. 12

ఘనుఁడనే ననుకొన్న
గలుగు మదంబు
ఘనతయు స్థిరమని
గనుగొన్నఁ దొలఁగు. 13

మనసు సత్త్వముఁ గామి
మాత్సర్యమొదవు
జనితమయ్యును నది
సాధుసేవఁ జెడు. 14

కామాదులను ద్రుంప
గలిగినవాఁడు
క్షేమంకర పథంబు
జేరగా నేర్చు. 15

అరి వర్గమును ద్రుంచు
పరమరహస్య
మెఱిఁగి వర్తించిన
మరిలేదు భయము. 16

తలఁపులలోపల
తలదూర్చకుండ
మెలఁగ; కామాదుల
గలుగు విముక్తి. 17

వెంరమందీ వైరు
లుండచోటివ్వ
కుండుటొక్కటె యుత్త
మోత్తమ పథము. 18

ఇది శ్రీనివాసుండు
యెఱిఁగి చెప్పినది
పదిలమైన పథంబు
పరమనోనిష్ఠ. 19

మనోనిష్ఠా ప్రకరణము సమాప్తము
శ్రీ రామకృష్ణ సోదరుఁడగు శ్రీనివాసునిచే
రచియింపఁబడినది.

ఓం.

శ్రీరామాయ నమః.

శ్రీ సుస్థాన దర్శనము

12. దైవనిష్ఠాప్రకరణము

జనవిభుండుండని
జనపదమట్లు
గనుపట్టు దీసృష్టి
క్రమవిరుద్ధముగ. 1

జనవిభుఁడున్న రా
జ్యంబునఁబోలి
గనసౌను బ్రహ్మాండ
మున నియమంబు. 2

క్రమసూత్రబద్ధమై
గన్పట్టు నీ; ని
యమము నేర్పరచు ని
యామకుఁడెవఁడు! 3

సృష్టి నియమమును
స్థితినియమమ్ము
స్రష్టనురూపింప
జాలు హేతువులు. 4

శాసించువాఁడు శా
సనము లేకున్న
భాసింప నేర్చునే
బ్రహ్మాండమిట్లు. 5

అనిబుద్ధి తోడ ని
యంతను వెదకి
గనలేక; ధ్యానయో
గంబున నిల్చి. 6

తనగుణములు గప్పఁ
గనరానిదాని
గనిరి; దేవాత్మశ
క్తిని పూర్వమునులు. 7

దేవాత్మశక్తియే
దేవుని మాయ
ఈ విశ్వసృష్టికి
నిదియె కారణము. 8

మాయతో గూడంగ
మాయికుఁడనుచు
సేయంగబడె నామ
ధేయ మీతనికి. 9

మాయికుఁడే తన
మాయచే సృష్టి
చేయించి తానందు
జేరెపాలింప. 10

క్రమముదప్పని నియ
మమ్ము నేర్పరచి
క్రమమున సృష్టికా
ర్యము జేసె నితఁడు, 11

సూర్యచంద్రగ్రహ
తారలీశ్వరుని
కార్యములోనివి
కర్తయీశుండు, 12

సర్వభూత వ్యవ
హారజ్ఞుఁడగుట
సర్వేశ్వరుం డొప్పు
సర్వజ్ఞుఁడనగ. 13

సత్యసంకల్పుండు
సత్యకాముండు
సత్య స్వరూపుఁ డీ
సర్వేశ్వరుండె. 14

ఇతఁడెయంతర్యామి
యితఁడెనియంత
సతతమీతఁడె జీవ
తతికిఁ బ్రేరకుఁడు. 15

జననంబు మరణంబు
సర్వేశునియమ
మునకులోబడి భూత
ములకుఁ బ్రాప్తించు. 16

మెలకువ నిద్దుర
కలల నీశుండు
గలిగించుచుండు జీ
వులకు నెల్లపుడు. 17

బుద్ధిలోపలనుండి
బుద్ధినిలేపి
బుద్ధికి నీశుండు
బోధను గఱపు. 18

మనసులోపలనుండి
మదిని బ్రేరించి
మనసున కీశుండు
పనిని గల్పించు. 19

ప్రాణనాది క్రియలఁ
బరమేశునాజ్ఞ
ప్రాణమయంబు; ప్ర
వర్తించుచుండు. 20

అన్నమయంబు నం
దున్న యీశుండు
అన్నకార్యంబుల
నన్ని జేయించు 21

హృద్దేశముననున్న
యీశునాదేశ
మెద్దియో యదె జీవుఁ
డీ దేర్పనేర్చు. 22

ఇచ్ఛయ నిచ్ఛప
రేచ్ఛల ఫలము
వచ్చు జీవులకు దై
వ ప్రేరణమున. 23

దైవనిర్ణయమును
దప్పింపనోప
డీవసుంధర నెవ్వ
డెట్టివాఁడైన. 24

కదలదు మెదలదు
కడకు చీమైన
హృదయనియంత తా
నిడకున్న నాజ్ఞ. 25

ఇక్కట్టులను బాప
మక్కువగూర్ప
నిక్కముగా నీశుఁ
డొక్కడే కర్త. 26

జీవుల నుద్ధరిం
చెడి మార్గమొక్క
దేవుఁ డెఱుంగును
దెలియ లేఱోరులు. 27

ఏకాలమున కెయ్యి
దెట్టులజరుగు
నాకాల కార్యము
లాయీశుఁడెఱుగు. 28

మాయా విమోహిత
మానవుండెపుడు
మాయావి నెఱుఁగడు
మాయ నెఱుఁగడు. 29

మమతయహంకృతుల్
మాయచే గలుగ
కుమతియౌ నరుడంత
గ్రుంకు మోహమున. 30

దైవభీతి యొకటె
ధర్మ బీజంబు
దైవభక్తియె మాయ
దాటసాధనము. 31

దైవశాసనము నౌ
దల దాల్చి బుధుఁడు
జీవింపనగుతోడి
జీవులఁగూడి. 32

భగవంతుఁడన్న నో
భయభక్తు లెవని
కగునగ్గలం బతం
డగు కృతార్థుండు. 33

మాయ దాలంగిన
మనుజుఁ డీశ్వరుని
మాయగా జగమును
మదిని భావించు

మాయా వినర్పించు
మార్గ మొక్కటియె
మాయా విముక్తికి
మహిత మార్గంబు. ౩౫

మాయికు నర్పించు
మనుజు సన్నిధికి
డాయంగ నేరదు
మాయ యెన్నఁడును. ౩౬

మనసు సమర్పించి
మమతల విడిచి
మనుజుఁ డీశుని గొల్వ
మును కొనవలయు. ౩౭

ఎవని నీశుఁడనుగ్ర
హింప నెంచెడినో
అవని నాతనికాతఁ
డగు రక్షకుండు ౩౮

ఏ యవస్థను జీవి
కెయ్యది వలయు
నాయవస్థను దాని
నతఁడె యొసంగు. ౩౯

ఎవ్వఁడంతర్యామి
యీ విశ్వమునకు
నవ్విభునకు విశ్వ
మగు శరీరంబు. 40

ఈ విశ్వమునగల
యే వస్తువైన
నా విశ్వమూర్తికి
నవయవంబయగు 41

ఏ పదార్థమునైన
నీశ్వరబుద్ధి
తో పూజసేయ సం
తుష్టుఁడౌ నతఁడు 42

దేవుని పేర ప్ర
తీకమునుంచి
సేవింపనీశుండు
సేవలందుకొను 43

ఖగమృగ పశుజంతు
నగనరతరుల
వగపడు నీశ్వరుం
డర్చనసేయ 44

పిలిచిన పిలుపెల్ల
విను నీశ్వరుండు
పిలుపు నిజంబైన
పలుకునతండు 45

కరమహం వృత్తికా
కరుడయియున్న
పలుకీశ్వరుండు వాని
మొర వినబోడు 46

ఆ కొన్న శిశువెట్టు
లమ్మకై యేడ్చు
నాకై వడిసి నెవ్వం
డార్తుండై యూగు 47

సందర్శనాపేక్ష
నొందునా భక్తుం
సందేహమెడల నీ
శ్వరుండు గన్పట్టు. 48

విశ్వశరీరుండా
విశ్వేశ్వరునకు
విశ్వాసపాత్రుండై
వెలయు భక్తునకు. 49

శాశ్వతమగు శాంతి
సౌభాగ్యములను
ఈశ్వరుండిడ సంశ
యింపఁడు నిజము 50

ఎవని సంరక్షింప
నీశుండుదలఁచు
నవని నాతనిభార
మతఁడువహించు. 51

భగవదనుగ్రహ
ప్రాప్తికై నరుఁడు
జగదీశు నర్చింప
దగు బుద్ధివొడమ, 52

మానసమున నెంచి
జానకీరమణు
శ్రీనివాసుఁడు రచిం
చెను; దైవనిష్ఠ. 53

దైవనిష్ఠా ప్రకరణము సమాప్తము

శ్రీ రామకృష్ణ సోదరుఁడగు శ్రీనివాసునిచే
రచియింపఁబడినది.

శ్రీరామాయ నమః.

అనుష్ఠానదర్శనము

13. పరమార్థనిష్ఠాప్రకరణము

వైదికధర్మంబు
భక్తియు దపము
సాధనంబులు నాల్గు
సాధనలకును. 1

జ్ఞానమొక్కడె మోక్ష
సాధనంబరయ
దాని కాచార్యుండు
తగిన సాధనము. 2

శ్రుతులు బోధించెడి
హితబోధవిన్న
మతిమంతుడే మోక్ష
మార్గముద్రొక్కు. 3

విసివి విరక్తుడై
వెదకినగాని
పసలేని సంస్కృతి
కొసగానరాదు. 4

ప్రవిమల వైరాగ్య
ప్రాభవంబొండె
భవసాగరముదాట
భటువైననావ. 5

నావను నడిపించు
నావికునట్లు
భావింప మోక్షేచ్ఛ
భవముదాటించు, 6

ఘనతరమగు వివే
కము త్రోవజూప
జననేర్చు నౌక ప్ర
శస్త మార్గమున. 7

సాధనంబులు నాల్గు
సమకూడినపుడె
వేదాంత వినువీధి
విహరించుబుధుఁడు. 8

శమదమంబులతోడి
శ్రవణాదికంబు
క్రమము దప్పక సేయ
కలుగు జ్ఞానంబు. 9

ప్రారబ్ధమునకు; శ
రీర మర్పించి
యారంభ శూన్యుఁడై
యలరు బుధుండు, 10

జీవభావంబు న
శించిననాడు
భావమందీశుండు
బ్రహ్మమై వెలుఁగు 11

సమయ ననాత్మ భా
వము పానసమున
శమియించు భేద భా
వములు తమంత. 12

జీవేశ్వరులు మాయ
చేత కల్పితులు
జీవుఁడు నిజమైన
దేవుఁడు నిజము, 13

జీవభావంబు; న
శించెడి వఱకు
భావమందీశుని
పాసింపవలయు, 14

ఈశుని కృపలేక
నెవ్వండును భవ
పాశవిముక్తిని
బడయంగలేడు. 15

పరమార్థమిది; శ్రీని
వాసుఁడీ నిష్ఠ
పరతత్త్వ సాధనా
పరులకై బలికె, 16

పరమార్థ నిష్ఠాప్రకరణము సమాప్తము

శ్రీరామకృష్ణ సోదరుఁడగు

శ్రీనివాసునిచే రచియింపఁబడినది

ఓం.

శ్రీరామాయ నమః

అనుష్ఠాన దర్శనము

14. తత్త్వనిష్ఠా ప్రకరణము

పంచభూత వికార
మెంచగా తనువు
వంచింపఁబడి నరుఁ
డెంచుతా నెయని, 1

సారథ్య మొనరించుఁ
సత్త్వాదికంబు
కార్యనిర్ణయమున
కరణమౌ మనము 2

కార్యభారము మోయుఁ
గాయంబును; వ్యవ
హారమునకు నింద్రి
యములు బూనుకొను. 3

కర్మానుగుణముగ
గలుగు నీ యఖల
నిర్మాణమునకర్త
నిఖిలేశ్వరుండు. 4

అజ్ఞానియగు నరుం
డఖిలంబు ను తన
ప్రజ్ఞా జనితమంచు
ప్రబలగర్వియగు. 5

ప్రాజ్ఞునిదైనట్టి
ప్రజ్ఞకీశ్వరుని
యాజ్ఞ కారణమని
యరయుటే యొప్పు. 6

తన దేహ నిర్మాణ
మునకు దాగర్త
ననిచెప్ప నొప్పునే
యజునకునైన. 7

తన కల్పనముగాని
తనువునందున్న
మనసుమాత్రంబెట్లు
తన కల్పనయగు. 8

దేహనిర్మాణంబు
దేహవర్తనము
దేహచ్యుతియు; దేవ
దేవునాజ్ఞనగు. 9

మనసు యహంబుద్ధి
తనువాది సకల
మునుబనిసేయు నీ
శుని; నియమమును. 10

జరుగుచుండెడి దాని
నెఱుఁగుటొక్కటియె
నరయ జీవునిచేత
నైనకార్యంబు, 11

కాని; యజ్ఞానఁబు
గప్ప జీవుండు
తానె కర్తనటంచు
దలపోయుచుండు. 12

వినుము; విక్షేపమ
విద్య యావరణ
మనునివి; తనరూపు
గనుపింపనీవు. 13

స్పష్టముగానుండ
ద్రష్ట్రుతదనకు
ద్రష్టతాననుటలో
తగదు సంశయము. 14

తెలియు వాఁడు తనను
దెలియంగలేడు
తెలియు వానికి వేఱు
తెలియఁబడునది. 15

తనకు దోఁచునదెల్ల
తానుగాఁబోదు
తనకు తానెన్నఁడు
ద్రష్టగాఁబోఁడు. 16

దృశ్యములగు మనో
దేహేంద్రియములు
దృశ్యములను జూచు
దృక్కుకన్యములు. 17

నిజమరసితివేని
నీకుదోఁచెడిది
నిజముగా నెన్నఁడు
నీవుగాఁబోవు. 18

తనకు దృశ్యములగు
మనసును బుద్ధి
తనువు నింద్రియములు
తానవదగవు. 19

తనకు గోచరమగు
ధర్మమేదైన
తనదిగా దనుటయే
తత్త్వసారంబు 20

దృశ్యములను నిషే
ధింపఁగా మిగులు
దృశ్యభిన్నంబైన
దృక్కె చిదాత్మ. 21

నేననువృత్తిని
తానుగా నెఱుఁగు
ఆ నేనె దృశ్యము
గాని తానగును. 22

ధీతమముల మనో
దేహేంద్రియముల
నాత్మగా మదినెంచు
నజ్ఞుఁడౌ నరుఁడు, 23

తనువు నింద్రియములు
తమ మహాకృతియు
మనసును గాను; ధీ
యును నేనుగాను. 24

జననంబు మరణంబు
జరయును రుజయు
తనువునకేగాని
తనకు లేవరయ. 25

జ్ఞానయత్నేచ్ఛల
జ్ఞానమోహాములు
మానావమానముల్
మనసు ధర్మములు. 26

కర్తృత్వమగు నహం
కార ధర్మంబు
భోక్తృత్వమును నహం
బుద్ధి ధర్మంబె. 27

తనదు ధర్మములుగా
గనుపించెడి సుఖ
మును దుఃఖమును నహ
మునకు ధర్మములు. 28

దృశ్యములను నిషే
ధింపఁగా మిగులు
దృశ్య విలక్షణు
దెలియుటేనిష్ఠ. 29

పరమ రహస్యంబు
పరమోత్తమంబు
పరతత్త్వమిది శ్రీని
వాసకృతంబు. 30

తత్త్వ నిష్ఠాప్రకరణము సమాప్తము
శ్రీరామకృష్ణ సోదరుఁడగు
శ్రీనివాసునిచే రచియింపఁబడినది

ఓం

శ్రీరామాయ నమః

అనుష్ఠాన దర్శనము

15. జ్ఞాననిష్ఠా ప్రకరణము

అహమను పదముచే
    నరయగా తన్ను
తన రూపమై సత్తు
    తప్పకదోచు, 1

నీవను మాటకే
    నిశ్చితార్థంబో
అదియను పదమున
    కదియె యర్థంబు. 2

అగ్న్యాదులకుబోలె
    యాత్మయందునను
ధర్మి ధర్మంబులు
    తామభిన్నములు. 3

తాము భిన్నములౌట
    ద్రష్టృ దృశ్యములు
ద్రష్టయౌ యాత్మకు
    తగదు దృశ్యతయు, 4

ఆత్మకభిన్నంబ
యై ప్రకాశించు
ఆత్మ ధర్మము దృశ్య
మై యుండదెపుడు. ౫

ఆత్మ స్వరూపంబు
నాత్మ ధర్మమును
ఆత్మ తదంశంబు
లరయంగ లేవు. ౬

ఆత్మధర్మము దృశ్య
మై యుండరాదు
దృశ్యమౌ ధర్మమా
త్మయేతరంబు, 7

సత్ స్వధర్మంబులు
చిత్తును సుఖము
సత్తుకభిన్నముల్
స్వగతాభిదములు. 8

పరమౌ సుఖ స్వరూ
పంబయ్యుసత్తు
ఆవరించెడి దుఃఖ
మన్యభావనల. 9

ఆత్మదర్శనమున
నాత్మ సుఖంబు
స్వస్థచిత్తముచేత
సాధకుండొందు. 10

అహము దయింపంగ
నయ్యో సంసార
మహమునశించిన
నదియునశించు. 11

చిత్తును జడమును
జేరనేకముగ
జని మృతులాత్మ సం
జని తమ్ములయ్యో. 12

చిజ్జడంబులు రెండు
జేరనొక్కయెడ
నాత్మ బింబంబహా
మందు దోచుటయె. 13

చిత్ప్రతిబింబంబు
జేరగతన్ను
ఆత్మకైవడి బోధ
నహముభాసించు. 14

అనుష్ఠాన దర్శనము

చిత్తవృత్తులు సదా
చిత్సమంబులుగ
భాసించుచున్నవి
ప్రతిబింబమున నె. 15

తెలియువాఁడను పేరు
గలదియై యహము
కర్తనేననుచు దా
గను ననాత్మకము. 16

చిత్తవృత్తులచేత
జేర్చంగబడిన
స్వాదుపిప్పలము న
స్వాదించు నహము. 17

నేను; నే ననుటచే
యే నేనుదోచు
నదియె భాసించు దా
నహము లేనపుడు. 18

అహము లయించిన
నలయసత్తగుచు
యే నేనుదోచెడు
నా నేనె తాను. 19

ఏ నేను దృశ్యమో
నా నేనె జడము
ఘటపటాదికమట్లు
గనదగుదాని, 20

బుద్ధియు; నహమును
బోలి దృశ్యంబె
ఆ హేతువున నయ్యు
దగునుజడంబు, 21

ప్రాణమింద్రియములు
వపువునుమనము
వేద్యతజడములై
విలసిల్లుచుండు. 22

చిత్తుసత్తేయగు
సత్తెయగా ప్రియము
తద్విరుద్ధములుగా
దనరు నన్యములు. 23

తన రూపముగ చిదా
త్మను జూడవలయు
విడువనో నితరమ
ప్రియమసజ్జడము. 24

రుద్ధమౌ మదిచేత
శ్రద్ధతో జేయ
నాత్మచింతనకబ్బు
ననురూపఫలము. 25

ఆత్మ సంస్థితి మది
నభ్యసింపనగు
చెదరెనేని మనంబు
చేరు బాహ్యంబు. 26

కారణాత్మనువీడి
కదలిబాహ్యమున
కరుదెంచుధీ జేయు
నన్యచింతనము. 27

ఆత్మనుండి వెలికి
నరుగు చిత్తమును
మరలించి యాత్మలో
మరల జేర్పనగు. 28

కామభోగములందు
యేమనంబునకు
వ్యాప్తియుండునో దాని
వారింపవలయు. 29

కామమటు లయంబు
కడు పనర్ధకము
కాన చిత్తలయంబు
గానీయరాదు. 30

చిత్తము; లయమును
రెండు సుషుప్తి
అది నిగ్రహాంబున
నలయమైయుండు. 31

అలయసిద్ధికి మది
నభ్యసింపనగు
నలయమనంబున
కాత్మగమ్యంబు. 32

లయమునుండి మదిని
స్వయముగా లేపి
ఆత్మయందున జేర్చ
నగు దానినంత. 33

ఆత్మదర్శనమున
నాత్మలోనున్న
స్థిరమైనమనమది
చెదరదెన్నటికి. 34

అహాము లేనిది విల
యంబునొందనిది
యైన చిత్తమెసంవి
దైక్యంబుగలది. 35

స్వప్న నిద్రలు లేని
స్వస్థచిత్తంబె
సర్వోత్తమంబైన
సత్తపః ఫలము. 36

స్వప్న సుషుప్తులు
జననంబు లేని
మనమదిబొందును
తన నిజ రూపు. 37

స్వాత్మబోధకసూక్తి
జాలకమిద్ది
శ్రీనివాస కృతంబు
చిదుపదేశంబు. 38

జ్ఞాననిష్ఠా ప్రకరణము సమాప్తము
శ్రీ రామకృష్ణ సోదరుఁడగు శ్రీనివాసునిచే
రచియింపఁబడినది.

శ్రీరామాయ నమః

అనుష్ఠాన దర్శనము

16. ఆత్మనిష్ఠా ప్రకరణము

నేను నేననిదోచు
నే నెవ్వఁడనని
తాను తన్వేదుకంగ
తనరూపుదోచు. 1

దృష్టికి ద్రష్టయగా
దృక్కే చిదాత్మ
దృష్టి సాధనమున
దృక్కు గన్పట్టు. 2

బు ంద్రియంబుల
పోకడనుడుప
శ్రద్ధాన్వితునకబ్బు
శుద్ధాత్మదృష్టి. 3

చిత్తంబు నిలుపక
చేజేలకైన
చిత్తునఁ జిత్తంబు
జేర్పంగరాదు. 4

జ్వరపీడితుండిల
శర్కరనట్లు
విరతి విహీనుండు
విమలునివిడుచు. 5

శుద్ధదర్పణమట్లు
శోభిల్లకున్న
బుద్ధికంతర్దృష్టి
బొందలదెన్నటికి. 6

సూక్ష్మమౌ మదిమును
సూక్ష్మదర్శనులు
సూక్ష్మాతి సూక్ష్మమౌ
శుద్ధాత్మగనిరి. 7

బుద్ధి సూక్ష్మాకృతి
బొందలదేని పరి
శుద్ధమౌ నీయాత్మ
శోధింపఁబడదు. 8

నిద్రయు స్మరణంబు
నిత్యాత్మనిష్ఠ
భద్రతకునుగూర్చు
భయమునిజంబు. 9

ఊహామపేతకమగు
యాత్మస్థితి
మోహనిద్రాజ్ఞాన
మూఢాదులడ్డు. 10

ఆత్మాచలంబెక్క
నరుగుటకొక్క
స్వాప్రబోధ వి
జ్ఞానమే మెట్టు. 11

వినుతాత్మనిష్ఠను
విసువులేకుండ
మనుజుఁడనుష్ఠింప
మునుకొనుకొఱకు. 12

మాననీయంబైన
మహితాత్మనిష్ఠ
శ్రీనివాసుఁడు జెప్పె
చిత్తసాధనము. 13

ఆత్మనిష్ఠాప్రకరణము సమాప్తము
శ్రీరామకృష్ణ సోదరుఁడగు
శ్రీనివాసునిచే రచియింపఁబడినది

ఓం.

శ్రీరామాయ నమః.

అనుష్ఠాన దర్శనము

17. సహజ నిష్ఠాప్రకరణము

తాను లేకున్న దా
ద్రష్ట యెట్లగును
తానెన్న తనరూపు
దాస్వస్థుఁడగును. 1

తనువుకు ద్రష్టయై
తానున్న యెడల
తను తాపమెన్నఁడు
తనకుండబోదు. 2

మనసుకు ద్రష్టయై
మరువకయున్న
మనసు చలించదు.
తన తావునుండి. 3

నేనను వృత్తిని
నిష్ఠతోనరయ
నేనునదియె స్వ
స్థానమునబడు. 4

మరపును నిద్రను
మఱువక యున్న
స్థిరమైన నిలుకడ
జేకురు నిజము ॥ 5

ద్రష్టుత బుట్టునా
స్థానము వెదుక
స్వస్థలంబున గల్గు
సంస్థితి దనకు 6

స్వ తిగనియుచ్చ
సంస్థితియందు
స్వస్థతం బడసిన
బనిలేని వాఁడు ॥ 7

సహజసంస్థితికి నీ
సాధనక్రమము
మహిశ్రీనివాసుండు
మహితమార్గమనె ॥ 8

సహజనిష్ఠాప్రకరణము సమాప్తము

శ్రీ రామకృష్ణ సోదరుఁడగు శ్రీనివాసునిచే
రచియింపఁబడినది.

శ్రీరామాయ నమః.

అనుష్ఠాన దర్శనము

18. అనుభూతి షష్ఠప్రకరణము

నేను దేహముగాను
కానింద్రియములు
నేను సద్రూపుండ
నేను చిద్ఘనుండ ॥ 1

నేను ప్రాణముగాను
నేబుద్ధిగాను
నేను సద్రూపుండ
నేను చిద్ఘనుండ ॥ 2

నేనహంకృతిగాను
నేగాన విద్య
నేను సద్రూపుండ
నేను చిద్ఘనుండ ॥ 3

నేను కర్తనుగాను
నే భోక్తగాను
నేను సద్రూపుండ
నేను చిద్ఘనుండ ॥ 4

నాకు జన్మము లేదు
నాకు లేదు మృతి
నాకు లేదు భయంబు
శోకము లేదు, 5

నాకు మోహము లేదు
నాకు లేదు రుజ
కాదు పిపాస లే
దాకలి లేదు!॥ 6

నే నిర్వికారుండ
నే నిశ్చలుండ
నేను నిర్గుణుఁడను
నే నసంగుండ ॥ 7

నే నవ్యయుండను
నేను వ్యాపకుఁడ
నేను నిర ముఁడను
చు నిర్మలుఁడ॥ 8

నే నిరవద్యుండ
నేను నిత్యుండ
నే నఖండుండను
నే నిరంజనుఁడ ॥ 9

నే నద్వితీయుండ
    నే ననంతుండ
నే నిత్యసత్యుండ
    నే నిరామయుండ ॥ 10

నేనె పరంజ్యోతి
    నే పరాత్పరుండ
నేను నిర్దుఃఖుండ
    నే చిన్మయుండ ॥ 11

నిరతిశయసుఖుండ
    పురుషోత్తముండ
పరమాత్ముండను నేను
    ప్రత్యగాత్ముండ ॥ 12

సర్వకారణుండ నే
    సర్వసముండ
సర్వసాక్షిని నేను
    సర్వగతుండ ॥ 13

అప్రమాణుండ నే
    నద్వితీయుండ
అప్రమేయుండ నే
    నాగమోక్తుండ ॥ 14

నేను నిర్ద్వంద్వుండ
నేను నిష్క్రియుఁడ
నేను నిర్ముక్తుండ
నే జ్ఞానఘనుఁడ ॥ 15

తన నెఱిఁగినవాని
యనుభూతి నిష్ఠ
యని శ్రీనివాసుండు
వినిపించెదేని ॥ 16

అనుభూతి నిష్ఠాప్రకరణము సమాప్తము
శ్రీరామకృష్ణ సోదరుఁడగు శ్రీనివాసునిచే
రచయింపఁబడిన అనుష్ఠానదర్శనము సమాప్తము

ఓం తత్సత్

పేజీ ప

1

9

10

11

11

12

12

13

13

17

53

58

65

71

75

79

83

83

అనుష్ఠాన దర్శనము

పరిశోధనపత్రము తప్పొప్పుల పట్టిక

పేజీ	పద్యసంఖ్య	పాదము	తప్పు	ఒప్పు
1	3	1	చెడిపోప	చెడిపోవ
9	6	3	వరత	పరత
10	11	1	కొనియస్ఠా	కొనియనుష్ఠా
11	1	3	సరా	పరా
11	3	1	ధీమావస	ధీమానస
12	6	2	మనముందు	మనముండు
12	8	4	దమరయంత	దమయంత
13	10	1	చిత్తంగొందె	చిత్తంబొందెః
13	10	3	స్వస్థుఁడుగాదేని	స్వస్థుఁడుగాదేవి
17	1	4	బగతి	జగతి
53	33	1	భగకుంతు	భగవంతు
58	2	1	జ్ఞానమొక్కడె	జ్ఞానమొక్కటె
65	16	2	తానుగ	తానుగా
71	10	4	సాధకుటొందు	సాధకుఁడొందు
75	30	2	పనర్ధకము	వనర్థకము
79	10	2	యాత్మసంస్థి	యాత్మసంస్థితికి
83	6	3	కాముపిపాస	నాకుపిపాస
83	8	4	నేచు	నేను

ప్రబుద్ధగీత

ప్రబుద్ధగీత

ఓం

శ్రీ రామాయ నమః

సద్గురుభ్యో నమః

ప్రబుద్ధగీత

ధీంద్రియముల కెవఁ డధీశుఁడై జీవుని
బంధమునకు మోక్ష పదమునకును
కారణుండు నయ్యె ఘనుఁడా రఘూద్వహు
భవభయంబుఁ బాపఁ బ్రస్తుతింతు. 1

చిన్ననాఁటనుండి చిత్తమెవ్వనిపాద
పద్మమున్నఁ బూర్ణ భక్తి నెఱపు
నమ్మహాత్ము నాదునగ్రజు శ్రీరామ
కృష్ణగురుఁ, బ్రబుద్ధ హృదయు నెంతు. 2

శ్రుతిపథం బెఱింగి హితమతి వేదాంత
వీథి నరుగ భవము వీడు నంచు
నిజముశంఖ మొత్తి విశ్వగురుస్థాన
మాక్రమించు శంక రార్యుఁ దలఁతు. 3

వీతరాగులకును విజితేంద్రియులకును
విగత మత్సరులకు విజ్ఞులకును
మోహ శోక భయ ముక్త మానసులకు
మాన్యచరితులకు నమస్కరింతు. 4

అని యిట్లు దేవ గుర్వాచార్య సాధు సజ్జనంబులకు నమస్కరించి ;

సత్యనియతి సర్వ భూతహితం బప
రిగ్రహంబు ధీవి నిగ్రహంబు ;
చౌర్యరహితవృత్తి, శౌచ, మాస్తిక్యంబు,
త్రికరణములశుద్ధి, తెగువ గలిగి. 5

స్వార్థచింత లేక – సర్వేశుకృప తన
కబ్బినంతె గొనుచు నిబ్బరంపు
హృదయమున సతంబు విషయములఁ జడియక
స్వాంత మీశునందుఁ జక్కఁ జేర్చి. 6

ధీనియంతృకరుణ నీపింపఁ బురుషోత్త
మాఖ్య దేవదేవు ననుదినంబుఁ
బూజ సేయఁ జేయఁ బొడమిన పుణ్యాతి
శయముచే వివేక నయన మొప్ప. 7

శమదమాది షట్క సంపత్తి వైరాగ్య
మమృతపదవి నొంద నాతురతయు
హృదయమున జనింప మొదలంట సంసార
తరువుఁ గూల్చ జ్ఞాన పరశువునను. 8

జ్ఞాన మెద్ది? దాని సాధనక్రమ మెద్ది?
స్వానుభవముయొక్క సరణి యెద్ది?
అని విచారమగ్ను లయి మార్గ మెఱుఁగని
సాధకులకు విమల బోధ గఱప. 9

జ్ఞాని యనుభవంబు మానుగ నే నీ ప్ర
బుద్ధ గీతయందుఁ బొందుపఱతు
ముక్తి యన్న మనసు ముసుకొను మనుజాళి
శ్రద్ధతోడ దీనిఁ జదువుఁగాత. 10

ప్రబుద్ధ వచనము

నేను నే నటన్న నేని కర్థం బను
నాత్మచింతనమున నహముకన్న
నన్యమైన సచ్చిదానందుఁడే నేనను
నిజ మెఱింగినాఁడ నేఁడు నేను. 1

ఎఱుఁగఁబడున దెల్ల నెఱిఁగెడి దానికి
నన్యమై వెలుంగు ననెడి యుక్తి
తను హృషీకతతులు తాను గా దనియెడు
నిజ మెఱింగినాఁడ నేఁడు నేను. 2

ఎఱుఁగుదానిధర్మ మెఱుఁగంగఁబడ దను
సూక్ష్మతత్త్వ మరసి సుఖము దుఃఖ
మాత్మయం దొకప్పు డైనను లేదను
నిజ మెఱింగినాఁడ నేఁడు నేను. 3

ఎఱుఁగఁబడెడిధర్మ మెఱుఁగంగఁబడు దాని
కనెడి యుక్తివలన నాత్మయందు
ఎఱుఁగఁబడున దెన్నఁ డెద్దియు లేదను
నిజ మెఱింగినాఁడ నేఁడు నేను. 4

ఆత్మవేత్తయైన నపరిగ్రహాము వీడి
వస్తుసంగ్రహైక పరత నున్న
చిత్తువిడిచి తనువు పొత్తుఁగోరుటె యని
విడిచినాఁడ దాని విధిగ నేను. 5

మేనితోడిసుఖము మానిన మనుజుండె,
మేన నాత్మబుద్ధి మాన నేర్చి
మేనిసుకమటన్న మెయితలంపే యని
విడిచినాఁడ దాని విధిగ నేను. 6

గౌరవమున దృష్టి గలిగినవారికిఁ
గాయమందు దృష్టి కలుగు నంచు
పూజలందుకొనుట పూర్ణమనంబున
విడిచినాఁడఁ దొలుత విధిగ నేను. 7

పరులు నిందసేయఁ బలుకంగరా దిఁకఁ
బూజఁ జేసినంత పొంగరాదు
వీని విడున మమత వీడు మేన నటంచు
విడిచినాఁడ దాని విధిగ నేను. 8

తనువునందుఁ దనకుఁ దమకె మున్నప్పుడే
సతులు సుతులు హితులు సంపదలును
తమకె ముదుగ మేన మమత లెక్కడిదని
విడిచినాఁడ దాని విధిగ నేను. 9

చప్పులవంకఁ బోవ సన్న్యాసియైనను
రసమునందె మిగుల రక్తుఁ డగును;
రసము విడువఁజేని రాగంబు చెడ దని
విడిచినాఁడ దాని విధిగ నేను. 10

విషయ చింతనముల విలసిల్లఁ జేసెడి
వచనములను వినుచుఁ బలుకుచున్న
యోగినైన నవియె భోగిఁ జేయు నటంచు
విడిచినాఁడ దాని విధిగ నేను. 11

వపువునకె తలంప వైరిగణంబులు
వపువు కాని నాకు వైరు లెవరు?
వైరిబుద్ధియున్న వపువుధీ చెడ దని
విడిచినాఁడ దాని విధిగ నేను. 12

తనువు కొఱకటండ్రు ధనమును గూర్తురు
తనువు కానినాఁడు ధన మిఁకేల?
తత్త్వతనువులందు తనువుదే ధన మని
విడిచినాఁడ దాని విధిగ నేను. 13

నింద్యమౌటఁ దనువు నిందింత్రు లోకులు
నింద చేసి రంచుఁ గుంద నేల?
తనువు కానినాకుఁ దమక మేల యటంచు
విడిచినాఁడ దాని విధిగ నేను. 14

మేను నేనటన్న మేకొనుఁ గష్టంబు
మెయితలంపు వీడ మేలు గలుగు
మేలుగోరునతఁడు మేను నే ననఁ డని
విడిచినాఁడ దాని విధిగ నేను. 15

వపువు సుఖములందు వలపు నడంచిన
మెయితలంపు వీడి మెలఁగ నేర్చు;
వలపు లుండువఱకుఁ దలఁపు వీడ దటంచు
విడిచినాఁడ వాని విధిగ నేను. 16

దేహబుద్ధి భేద బుద్ధి నొసంగును
భేదబుద్ధి నరుని భీరుఁ జేయు!
పొలయు భయము దేహ బుద్ధి పోవలెనని
విడిచినాఁడ దాని విధిగ నేను. 17

తత్త్వవేత్త ననెడు తలఁపైన నరునకు
మేని తమకమునని మెయికొనునని
తలఁపు వీడవలయు తత్త్వవేత్త కటంచు
విడిచినాఁడ దాని విధిగ నేను. 18

వేయిమాట లేల విశ్వంబులో ‘నేను’
‘నాది’ యనెడి తలఁపు పాదుకల
విడువఁదగినవానిఁ దడవుసేయక వేగ
విడిచినాఁడఁ దొలుత విధిగ నేను. 19

విధినిషేధ ప్రకరణము

సమాప్తము

ఓం తత్సత్

ఓం

శ్రీ రామాయ నమః

అభ్యాస ప్రకరణము

శమదమాది సుగుణ సంపత్తి లేకున్నఁ
జిత్త మాత్మయందుఁ జేరదనుచు
స్వస్థచిత్తమొంద సాధనసంపత్తి
నభ్యసించినాఁడ నంత నేను. 1

ఆత్మయందు మనము నట్టె నిల్పుదమన్న
నాత్మగాని తనువు లడ్డమగుట
తనువులెల్ల దాఁటి తత్త్వంబుఁ జేరంగ
నభ్యసించినాఁడ నంత నేను. 2

చెప్పికొనుట వినుట చింతించుట తదేక
నిష్ఠ నాత్మపరత నిలుచుటయును
జ్ఞానమునకు ముఖ్య సాధనం బని దీని
నభ్యసించినాఁడ నంత నేను. 3

ప్రతినిమేషమందు పరతత్త్వచింతను
సలుపవలయు నహము సమయునటుల
తత్త్వబోధ పూర్ణతను బొందుకొఱకని
యభ్యసించినాఁడ నంత నేను. 4

చిత్తు నే నటంచుఁ జెప్పనేర్చిననాఁడు
చిత్తు కానివాని పొత్తదేల?
చిత్తుతోనె మనము పొత్తింప వలెనని
యభ్యసించినాఁడ నంత నేను. 5

చిత్తువిడచి మనసు చేరెనా యన్యంబు
చిత్తునందదిమఱి చేరఁజనదు
కానఁ జిత్తమెప్పుడు కదుమెలంకువ నుండ
నభ్యసించినాఁడ నంత నేను. 6

ధీని గెలువరాదు ధీరభావము లేక
దీని గెలువకున్న దేహబుద్ధి
విడువ రాదటంచు విధిగను ధీరత్వ
మభ్యసించినాఁడ నంత నేను. 7

తనువు గానటంచుఁ దలఁచిన ఫలమేమి
తనుకి ముదుగకున్న తనువునంద
టుంచు మేనతలఁపు ద్రుంచఁగ నెవ్వాది
నభ్యసించినాఁడ నంత నేను. 8

తనువునకును గష్టతతులొనఁగూడిన
తనువునందుఁ దలఁపు దగులకుండ
తలఁపులందు నేనె తత్త్వమైతి నటంచు
నభ్యసించినాఁడ నంత నేను. 9

చిత్త మొక్క క్షణము చిన్మయి విడిచిన
తనువునందుఁ దలఁపు తత్క్షణంబె
యుద్భవించు నంచు నోరిమిఁ జిద్వృత్తి
నభ్యసించినాఁడ నంత నేను. 10

వ్యాధు లొదవునాఁడు వైరి పైకొనునాఁడు
మరణభయము కలఁత పఱచునాఁడు
దేహబుద్ధి విడుచు ధీ గల్గవలె నని
యభ్యసించినాఁడ నంత నేను. 11

ఒంటి దిరుగునాఁడు నురగంబు గనునాఁడు
వ్యాఘ్రవృశ్చికాళి వంకఁ బోవు
నాఁడు గూఁడ దనువు నాదను మది చెడ
నభ్యసించినాఁడ నంత నేను. 12

చిత్తునందు మనసు చేకను విడుచును
తలఁపు తనువునుండి తొలఁగువఱకు
దేహదృష్టి చెడిన రహము మన మని
యభ్యసించినాఁడ నంత నేను. 13

చూపు లోని కేఁగ శుద్ధాత్మునితలంపు
బాహ్యమునకు నేఁగ బ్రహ్మబుద్ధి
యుండవలయు నంచు నోపికఁ దద్వృత్తి
నభ్యసించినాఁడ నంత నేను. 14

ఆత్మమాత్ర మఖిల మను బోధ కవధి స
ర్వం బఖండ చిత్సుఖంబు గాఁగ
నిందుమనముతోడ నుండుటే యని; దీని
నభ్యసించినాఁడ నంత నేను. 15

బ్రహ్మ మైతి ననెడు పరిపూర్ణ బుద్ధికై
లో వెలికని చిత్త లోచనంబు
సంచరింపకుండ సత్తునందే చేర్ప
నభ్యసించినాఁడ నంత నేను. 16

ఆదియందె దాఁటి యడ్డంకు లన్నింటి
నా [illegible]బు కొఱకు నహరహంబు
దేహంబు విడువ ధీచేత మెల్లఁగ
నభ్యసించినాఁడ నంత నేను. 17

ఆత్మ గానిదాని నవలఁ ద్రోచుటయును
నాత్మబుద్ధితోడ నలరుటయును
ఏక కాలమందె యేర్పడవలెనని
యభ్యసించినాఁడ నంత నేను. 18

వెలికి లోని కనెడు వెత లెల్లఁ దీఱఁగాఁ
జిత్తునందు మనము చేరియుండెఁ
జిత్తునందుఁ దోఁచు చిత్రమే జగ మని
యెఱిఁగి దానివంక కరుగ నేను. 19

అభ్యాస ప్రకరణము సమాప్తము

శ్రీరామకృష్ణ సోదరుఁడగు శ్రీనివాసునిచే రచియింపఁబడిన

ఓం తత్సత్

ఓం

శ్రీ రామాయ నమః

స్థితప్రజ్ఞప్రకరణము

జ్ఞాన మొదవుటచేత నజ్ఞాన మణఁగ
తనువునందున్న నేనను తలఁపు దొలఁగ
చిత్తు నేనైతినని చిత్తుఁజేరినట్టి
చిత్తమేఁగదు చిన్మయు చెంతవిడిచి. 1

తనువు నేనైతినని మదిఁదలఁచినపుడు
తనువు విడనాడి చిత్తును దలఁపదాయె
చిత్తు నేనైతినని చిత్తుఁజేరి నేఁడు
చిత్తమేఁగదు చిన్మయు చెంతవిడిచి. 2

కాయమున కెన్ని క్లేశముల్ గలుగుచున్నఁ
గాయమును నేను గానని కడకుఁద్రోసి
చిత్తునేనైతినని చిత్తుఁజేరినట్టి
చిత్తమేఁగదు చిన్మయు చెంతవిడిచి. 3

'నాది' 'నే' ననునట్టి యనాదియైన
మాయసంసారమున భ్రమల్ మాసిపోవ
చిత్తు నేనైతినని చిత్తుఁజేరినట్టి
చిత్త మేఁగదు చిన్మయు చెంతవిడిచి. 4

దారలుం బుత్రులును ధన ధాన్యములును
భోగభాగ్యంబులును బరిపూర్ణములుగఁ
జేరియున్నను జిద్రూపుఁ జేరినట్టి
చిత్తమేఁగదు చిన్మయు చెంతవిడిచి. 5

మేను వ్యవహారపరతను మెలఁగుచున్న
స్త్రీజనంబులమధ్యను దిరుగుచున్న
వపువునం దభిమానంబు వదలినట్టి
చిత్తమేఁగదు చిన్మయు చెంతవిడిచి. 6

గంధమాల్యాంబరంబుల గాత్రమునకు
సంతతంబును బూజలు జరుగుచున్న
పూలపాన్పున దేహంబు పొరలుచున్నఁ
జిత్తమేఁగదు చిన్మయు చెంతవిడిచి. 7

ఇంద్రభోగంబులం బోలు నీప్సితముల
నెన్ని చేకూర్చి కూర్మితో నిత్తునన్నఁ
జిత్స్వరూపంబునందునఁ జేరినట్టి
చిత్తమేఁగదు చిన్మయు చెంతవిడిచి. 8

అనయము ప్రియాప్రియంబులు తనువునందు
దగులమొందిన బుద్ధికిఁ దగులుగాని
చిత్సుఖంబగు నాఁ కేఁకఁ జెందవనుచు
జిత్తమేఁగదు చిన్మయు చెంతవిడిచి. 9

గాలి యెండయు వానయు గాత్రమునకు
గాసి గలిగించుచున్నను గాసి యనక
గాత్రమును నన్యగాత్రంబు కరణిఁ జూచి
చిత్త మేఁగదు చిన్మయు చెంతవిడిచి. 10

పెంటకుప్పలయందును బెరడులందు
బూరిగుడిసెల యందును బొలములందు
మేను దొరలుచున్న నమ్మౌని మఱచి
చిత్తమేఁగదు చిన్మయు చెంతవిడిచి. 11

కఠిన శిలలందు సెలయేళ్ల గట్టులందు
శైలగహ్వరములను దేవాలయముల
మేను చీకాకుపడి సంభ్రమించుచున్న
చిత్తమేఁగదు చిన్మయు చెంతవిడిచి. 12

కట్ట జీర్ణాంశుకంబైనఁ గలుగకున్నఁ
గుడువ నన్నంబు తనకుఁ జేకూరకున్నఁ
బీడ లెన్నెన్ని తనువునఁ బెరుగుచున్నఁ
జిత్తమేఁగదు చిన్మయు చెంతవిడిచి. 13

మృత్యుదేవత చనుదెంచి యెదుటనిలిచి
తనకు హానినిగూర్పంగఁ దలఁచుచున్న
చిత్తునేనైతి ననిచిత్తుఁ జేరినట్టి
జిత్తమేఁగదు చిన్మయు చెంతవిడిచి. 14

వపువు మిత్రులయం దరివర్గమందు
నాత్మవిదులం దవిద్యావృతాత్ములందుఁ
దిరుగుచును బహుక్రీడలఁ దేలుచున్న
చిత్తమేఁగదు చిన్మయు చెంతవిడిచి. 15

బుద్ధివృత్తుల ననిశంబుఁ బూర్ణముగను
బోధమాత్రస్వరూపమై పొదలుచున్న
చిత్తు నేనై తినని చిత్తుఁ జేరినట్టి
చిత్తమేఁగదు చిన్మయు చెంతవిడిచి. 16

మాన మవమాన మనియెడు మాటలేదు
సుఖము దుఃఖము ననియెడి చూడ్కి లేదు
నిరతిశయమైన సుఖమున నిలిచినట్టి
చిత్తమేఁగదు చిన్మయు చెంతవిడిచి. 17

ముక్తకంచుకమం దను శక్తిలేని
విషధరముఁబోలి మమకార విరహితమగు
తనువు నందిఁకఁ దమకంబు తగదటంచుఁ
చిత్తమేఁగదు చిన్మయు చెంతవిడిచి. 18

ఇన్నిజన్మంబులకు హేతువేది యనినఁ
దనువునందలి తమకమేయని సతంబుఁ
దలఁచి యీనాఁడు మేల్కొని తత్త్వమరసి
చిత్తమేఁగదు చిన్మయు చెంతవిడిచి. 19

తప్రజ్ఞ ప్రకరణము సమాప్తము

శ్రీరామకృష్ణ సోదరుఁడగు శ్రీనివాసునిచే రచియింపఁబడినది

ఓం తత్సత్

ఓం

శ్రీ రామాయ నమః

ద్వంద్వాతీత స్థితి ప్రకరణము

నిరతిశయమైన ప్రీతికి నిలయమైన
నిత్యసుఖరూపమందట్టి నిలిచెబుద్ధి
దుఃఖరహిత తింబొంది తుష్టిఁ జెంది
యున్నవాఁడ నిజ తిం గన్న నేను. 1

నిర్వికల్ప స్వరూపంబు నిర్మలంబు
చిత్తవృత్తి విహీనంబు చిన్మయంబు
నైన నాయందు నే నిల్చి హాయిగాను
నున్నవాఁడ నిజ తిం గన్న నేను. 2

తల్లిదండ్రులు తనయులన్ తలఁపులణఁగె
జననమరణంబులను భ్రమల్ సమసిపోయెఁ
జింతఁ దొలఁగిన మనమున సంతసమున
నున్నవాఁడ నిజ తిం గన్న నేను. 3

అహము మొదలుగ తనువుతో నంతమైన
జడము నేగాను గనఁగ నజడమె యగుదు
ననుచు జడముల నభిమాన మట్టె విడిచి
యున్నవాఁడ నిజ తిం గన్న నేను. 4

ఈవియం దిసుమంతైన నిచ్చ లేదు
పుచ్చుకొననైనఁ గోరిక పుట్ట దెపుడు
ఇచ్చునెడఁ బుచ్చుకొనునెడ నిచ్చ లేక
యున్నవాఁడ నిజ తిం గన్న నేను. 5

మౌననియమమునం దుండ మనసు లేదు
వాగ్మినై యుండవలెనను వాంఛ లేదు
మౌనినై వాగ్మినై యుంట మాని యెపుడు
నున్నవాఁడ నిజ తిం గన్న నేను. 6

చేయఁదగు కార్యమిదియని చేయఁబూన
విడువఁ దగినదియని మరి విడువఁబూనఁ
జేయుటయు మానుటయు నను చేష్టలుడిగి
యున్నవాఁడ నిజ తిం గన్న నేను. 7

పలుకవలె సత్యమంచు నేఁ బలుకఁబోను
విడువవలె నన్నృతంబని విడువఁబోను
సూనృతాసూనృతంబులఁ జూడకెపుడు
నున్నవాఁడ నిజ తిం గన్న నేను. 8

భోగముల నొందవలెనని పొందఁబోను
విడువవలె భోగములనంచు విడువఁబోను
పొందుటయు మానుటయు నను పూన్కి లేక
యున్నవాఁడ నిజ తిం గన్న నేను. 9

ధనము గూర్చంగవలెనంచుఁ దలఁపఁబోను
విడువవలె నంచు మరి దాని విడువఁ బోను
ధనము గూర్చంగ విడువంగఁ దలఁపు లేక
యున్నవాఁడ నిజస్థితిం గన్న నేను. 10

ఆత్మయందట్టి శోకమోహముల సోఁపి
గాసిపడు మూఢుఁ డజ్ఞాన కలితుఁడగుచు
చిత్తధర్మంబు లని వాని చింత లేక
యున్నవాఁడ నిజ తిం గన్న నేను. 11

తత్త్వబోధామృతముఁ ద్రావి తన్మయతను
చిత్తము లయింపదానైనతత్త్వమందె
తనకు నన్యము గలదను తలఁపు లేక
యున్నవాఁడ నిజ తిం గన్న నేను. 12

పుట్టగోచికి కఱవయ్యుఁ బొంద వ్యథను
చీనిచీనాంబరములచేఁ జెంద ముదము
మంచిచెడ్డలఁ బరికించు మనసు లేక
యున్నవాఁడ నిజ తిం గన్న నేను. 13

కఠినశిలలందు శయనించి గాసిఁబొందఁ
బూవుసెజ్జఁ బరుండియుఁ బొరయ సుఖము
కఠినమని మెత్తఁదనమని కనని తిని
నున్నవాఁడ నిజ తిం గన్న నేను. 14

ఓం

సద్గురుభ్యో న

ధ్యా న :

కం॥ హృదయాంతర్గతు డగుచును
హృదయ తమంబెడల నడిపి
బోదవింపజేయు రఘుకులు
పదయుగళం బెంతు జ్ఞాన వ

కం॥ శ్రుత్యర్థమెల్ల పరమా
ద్వైతంబని కారికలను త త్త్వ
హితమతి వివరించిన యా
మతిమంతుని గౌడపాదు మ

కం॥ గోవింద పూజ్యపాదుని
భావించి మనంబులోన సద
సేవింతు శంకరార్యుని।
భావంబున నాత్మబుద్ధి శ్రద్ధ

కం॥ హస్తామలకాదులను ప్ర
శస్తులునౌ బ్రహ్మవిదుల స
న్యస్తుల శంకరశిష్యుల।
న్యస్తరజస్తముల విన ప్ర

ఓం

సద్గురుభ్యోనమః

ధ్యానము

హృదయాంతర్గతు డగుచును
హృదయ తమంబెడల నడిపి యెడద వివేకం
బొదవింపజేయు రఘుకులు
పదయుగళం బెంతు జ్ఞాన వహ్నిర గుల్పన్ 1

శ్రుత్యర్థమెల్ల పరమా
ద్వైతంబని కారికలను తత్త్వంబెల్లన్
హితమతి వివరించిన యా
మతిమంతుని గౌడపాదు మదినర్చింతున్ ॥ 2

గోవింద పూజ్యపాదుని
భావించి మనంబులోన వరయోగీంద్రున్
సేవింతు శంకరార్యుని।
భావంబున నాత్మబుద్ధి ప్రభవింపంగన్ ॥ 3

హస్తామలకాదులను ప్ర
శస్తులనౌ బ్రహ్మవిదుల సత్వజ్ఞుల స
న్న్యస్తుల శంకరశిష్యుల।
న్యస్తరజస్తముల వినమ్రత గొలుతున్॥ 4

ఓం

శ్రీ రామాయనమః

సద్గురుభ్యోనమః

పరమార్థదర్శనము

తే॥ గీ॥ నేతినేత్యాది వాక్యముల్ —నేతినేతి
యంచు కల్పితములనిషే-ధించి దేని
కల్పితముగాని దని కట్టు-కడకుఁ దెల్పె
నట్టి ప్రత్యక్స్వరూప చి -దాత్మ నేను॥

తే॥ గీ॥ తత్త్వమస్యాది వాక్య తా- త్పర్యమైన
బ్రహ్మచైతన్య మెయ్యది-ప్రత్యగాత్మ
యని యహంశబ్ద లక్షిత-మై తనప్పె
నదియె నేనౌదు కా నహ-మాదికంబు। 2

తే॥ గీ॥ అహమహమటంచు స్ఫూర్తియౌ-నహమునందు
జ్ఞేయభాగంబు విడువ — నజ్ఞేయమైన
నమే యాత్మయంచు సు-జ్ఞానమతిని
రసినాయంత నేనుంచు సహముబాసి ॥ 3

తే గీ॥ జ్ఞాతజ్ఞేయంబుగామిచే- జ్ఞప్తిరూపు
డైన యాత్మకు జ్ఞేయంబు-లైన తనువు
లన్యమై యుండ నవియెట్లు-లాత్మయగును
తనువులగాను వానికి ద్రష్టనగుదు॥ 4

పరమార్థ దర్శనము

తే. గీ. జ్ఞేయభాగంబు జ్ఞాతకు జెప్పరాదు
జ్ఞేయధర్మంబు లాత్మకు జెప్పరాదు
గాన, యిచ్ఛాప్రయత్న దుఃఖములు సుఖము
జ్ఞానమును, నాకులేవు నిస్సంశయంబు ॥ 5

తే. గీ. మూడవస్థల యందున మొనసియున్న
నాకసము భాసించుచు యట్లు నేను
జాగ్రదాదుల నంటమి జ్ఞానదెల్ల
సర్వగంబు నటుంచు నే నస్సంగగలను । 6

తే. గీ. షడ్వికారంబు వొందను నే నవికార
ములను వొందక యుంటి నో, గలిగియెపుడు
గానిలయు బుద్ధికిని సుఖానుగుణము
ఘనముగానుండ నే నిర్వికారి నగుదు । 7

తే. గీ. సర్వ గెలుగగ బుద్ధ్యాత్మ నడుమ ప్రభేద
వారి బుద్ధులకును నేనె ప్రభుడ నగుదు
నిత్యసుప్రకాశుడను నేను నిరతమందు
నేనె బ్రహ్మంబు నాయందె సమసుందు ॥ 8

తే. గీ. నాకు కారణమునలేదు నామహాత్మ
జగము నాయందు వెలసిల్లు జగమునకును
నేనె కారణమగుదును నిశ్చయంబు
బ్రహ్మతత్త్వంబుచేత నే వరలుచుందు ॥ 9

పరమార్థ దర్శనము

తే॥ గీ॥ ఈకనంబడు నానాత్వమెల్లజూడ
బ్రహ్మమందున మాయచే ప్రభవమొందె
నాస్తిసర్వంబు నరయంగ నాస్తినాస్తి
యంచు శ్రుతులును బల్కవే యార్తిదీర॥ 10

తే॥ గీ॥ శ్రుతుల బరికించి చూడంగ శ్రుతముగాదె
బ్రహ్మమందున మాయచే భవమటంచు
యుక్తినరయంగ నదియును యుక్తమయ్యె
సత్యమెట్లగు బరికింప జగమిదెల్ల ॥ 11

తే॥ గీ॥ సత్తుహేతువుయైన యసత్తులేదు
సత్తుహేతువుయైనట్టి సత్తులేదు
సత్తుహేతువుయైన యసత్తులేదు
సత్తుహేతువుగాగల సత్తులేదు ॥ 12

తే॥ గీ॥ ఎటుల తర్కించి చూచిన నిట్టులనుచు
కార్యకారణ నియమంబు కానబడమి
పుట్టుకయునున్న నది పట్టువాటకంటె
లేదుపరమార్థదృష్టిని లేదుభవము ॥ 13

తే॥ గీ॥ జాతిగలదని వాదింప జాలునెడల
జాతికిని కారణంబును చాటవలదె ?
కారణములేక కలుగునె కార్యమరయ
కార్యకారణములు యుండ గలవె యొకట ॥ 14

పరమార్థదర్శనము

తే॥ గీ॥ హేతువెయ్యదియని ముందు యెంచబడెనో
అదియె ఫలమయి తదుపరి నమరుచుండె
ఫలము నటువలె హేతువై బరగుచుండ
హేతుఫలములు కాదె యహేతుకంబు ॥ 15

తే॥ గీ॥ హేతుఫలముల నిర్ణయం బెఱుగరామి
జాతిలేదని వేఱె యెంచంగవలెనె
హేతుఫలములు సత్యంబులే యటన్న
హేతుఫలముల నిర్ణయం తేలలేదు ॥ 16

తే॥ గీ॥ ఈజగంబున దోచునీ హేతుఫలము
లిట్టివి యటంచు జెప్పంగ నెఱుగరామి
మాయచేతనె సృష్టి సంభవ మటంచు
నిజమెఱింగిన యార్యుల నిర్ణయంబు ॥ 17

తే॥ గీ॥ స్వయముగానైన నితరంబు వల్లనైన
నెట్టివస్తువు యైనను నెట్టులైన
జననమందదు నటుల్ల యసత్తు సత్తు
తలప సదసత్తు పుట్టుకే తగనివగును ॥

తే॥ గీ॥ పుట్టుకయె సంభవింపమి నెట్టులైన
జీవులకు పుట్టువుల్ మరి జెప్పరాదు
జీవులందఱు నజులౌట జీవులకును
కారణంబును నరయంగ గానరాదు ॥

పరమార్థ దర్శనము

తే॥ గీ॥ చిత్తమును పుట్టలేదు యీ చిత్తదృశ్య
ములును పుట్టుటయేలేదు పూర్ణమైన
బ్రహ్మమొక్కటె యేకమై వరలుచుండ
గన నవిద్యనె యివియెల్ల గలుగుచుండు ॥ 20

తే॥ గీ॥ ద్రష్టయును ద్రష్టచిత్తంబు దాని దృశ్య
మ మెల్ల నవిద్యచే బ్రజ్వరిల్లు
వానికెని జూడ పరమార్థభవము లేదు
స్వప్నమును బోలియుండు నీ జాగరంబు॥ 21

తే॥ గీ॥ పాన్పుపై కాయమొక్కటి పవ్వళింప
నన్యకాయంబు స్వప్నమం దలరు గాదె?
కలనుదోచెడి కాయంబు వరణిజూడ
చిత్తకల్పితమే యని చెప్పవలయు ॥ 22

తే॥ గీ॥ తనర గగనంబునందున తెరలినట్లు
తనదు నాశన మెప్పుడో తరిగినట్లు
బ్రహ్మభావంబు తానెట్లొ బడసినట్లు
చూడ కల నవి యెల్లను మాన్యతముతె ॥ 23

॥ గీ॥ గనగ సూక్ష్మంబునైనట్టి కాయమధ్య
భాగ మందున జూడమే పలువిధములు
స్వప్నమందున దోచెడి వస్తుసమితి
సత్యమేయన్న నివియెట్లు సత్యములగు ॥ 24

పరమార్థదర్శనము

తే॥ గీ॥ కాయమధ్యంబు నందున గలుగరాని
వస్తువర్గంబు జూడమే స్వప్నమందు
నివియు సత్యములేయన్న నెటులనుండు
నరమసూక్ష్మంబు నైన యిబ్భాగమందు ॥ 25

తే॥ గీ॥ స్వప్నమునదోచు నీ దృశ్య వర్గమెల్ల
చిత్తకల్పనయే యని చెప వలయు
లేదు పరమార్థముగ స్థితి దుభవను
చిత్తమే దృశ్యవర్గమై వెలుగుచుండు ॥ 26

తే॥ గీ॥ ద్రష్ట చిత్తంబు దృశ్యంబు తగునె చెపుమ
సత్యములటంచు బలుకంగ స్వప్నమందు
నటులె జాగరమందున నౌనుగాదె ?
స్వప్నమును బోలియుండు నీ జాగరంబు ॥ 27

తే॥ గీ॥ చిత్తము చలింప ద్రష్టయు వెలుగుచుండు
చిత్తము చలింప దోచునీ చిత్రదృశ్య
మెపుడు చిత్తంబు దృశ్యంబు బులెద్రష్ట
దోచుచుండునో సంసృతి దోచునపుడె ॥ 28

తే॥ గీ॥ ద్రష్టృ దర్శన దృశ్యభేదంబులెల్ల
స్పందితంబైన చిత్తంబు వలన గలుగు
స్పందితముగాని చిత్తంబు నందులేవు
ద్రష్టయును దృశ్యమును మఱి దర్శనంబు ॥ 29

పరమార్థ దర్శనము

తే॥ గీ॥
సుప్తియందున చిత్తంబు చూడబడమి
ద్వైతమటలేదు కలదు యద్వైత మందు
స్వప్నజాగరములయందు వరలుచిత్త
మందువల్లనె ద్వైతంబు అచటదోచు ॥ 30

తే॥ గీ॥
గ్రాహ్యగ్రాహక రూపమై గానుపించు
నట్టి యీద్వైత మిఖిల జూ పట్టుచెల్లి
స్పందితంబైన చిత్తంబు వల్లనగుట
చిత్తకల్పిత మిదియని చెప్పవలయు ॥ 31

తే॥ గీ॥
ఆత్మయందున కల్పిత మైనయట్టి
చిత్తమున కల్పితంబయ్యె చిత్రజగము
ఆత్మమాత్రంబుగాదోచు నఖిలజగము
చిత్తమునులేదు చిత్తసృష్టియును లేదు ॥ 32

తే॥ గీ॥
చిత్తమున ద్వైతభావంబు జేరినంత
చిత్తము చలించి కల్పన జేయుచుండు
చిత్తమున ద్వైతభావంబు జేరదేని
చిత్తమునులేదు చితసృష్టియునులేదు ॥ 33

తే॥ గీ॥
ఘటము మృత్తికయందున గలిగినట్లు
బ్రహ్మమందున విశ్వంబు ప్రభవమయ్యె
ఘటము మృద్భిన్నముగలేని కరణిజగము
బ్రహ్మభిన్నంబుగాలేదు బ్రహ్మమెయగు ॥ 34

పరమార్థదర్శనము

తే॥ గీ॥ ఆదియందున నంత్యంబు నందులేక
మధ్యగలయ జగమిది మిధ్యగాదె
మృణ్మయ ఘటంబు నందున మృత్తికట్లు
సత్యమగు బ్రహ్మమొక్కటే జ మునందు ॥ 35

తే॥ గీ॥ రజ్జుసర్పంబు నందున రజ్జువట్లు
శుక్తిరౌప్యంబునందున శుక్తిపోల్కి
విశ్వమున బ్రహ్మమొక్కటే శాశ్వతంబు
వితథమగు బ్రహ్మభిన్నమౌ విశ్వమెల్ల ॥ 36

తే॥ గీ॥ రజ్జుసర్పంబు భ్రాంతిచే రాజిలునటు
బ్రహ్మమున దోచు విశ్వంబు భ్రాంతిచేత
భ్రమనివర్తింప రజ్జురూపంబు మాడ్కి
బ్రహ్మమేదోచు దొరగు ప్రపంచబుద్ధి ॥

తే॥ గీ॥ చూచునది చూడబడునది చూపు యనెడి
మూడునుంగూడ యీ బ్రహ్మమొకటెగాని
బ్రహ్మమునకంటె భిన్నమౌ వస్తువొండు
సత్యముగలేదు యిది శ్రుతిసమ్మతంబు ॥ 38

తే॥ గీ॥ స్వప్నమందున స్వప్నంబు సత్యమయు
మెలకువను విస్మృతను నది మిథ్యగాదె
అటు లవిద్యావినిద్రను కలుజగము
సత్యమయ్యును నెఱుక నసత్యమె యగు ॥ 39

పరమార్థదర్శనము

తే॥ గీ॥ వెలుగు దోపంగ చీకటి విరిసిట్లున
విద్యచేత నవిద్య తా విరిసిపోవ
స్వప్నవస్తువు పోలిక సర్వజగము
మిథ్యగా దోచుచుండు ప్రబుద్ధునకును ॥ 40

తే॥ గీ॥ స్వప్నమయుడగు జీవుండు జననమొందు
మరణమును బొందు నటులె జాగరితుడైన
జీవుడును పుట్టువును బొందు చావునొందు
నంతియేగాని పరమార్థ మందుగాదు । 41

తే॥ గీ॥ ఐంద్రజాలికవిద్యచే నైనజీవు
డెటులజన్మించి మృతినొందు నటులజీవు
లందఱును జన్మమృత్యువుల్ బొందుచుండు
రంతియేగాని పరమార్థ మందుగాదు ॥ 42

తే॥ గీ॥ వాస్తవిక దృష్టి జూడనే వస్తువైన
పుట్టదెన్నండు నటువలె గి దెపుడు
బంధమోక్షంబు లనునవి ట్టిభ్రమలు
అవి యవిద్యనశించిన యంతదొలగు ॥ 43

తే॥ గీ॥ విను మనాదియయ్యైన యా విద్యచేత
నిద్రితుండైన జీవుండు నిద్రనుండి
యెపుడు మేల్కాంచు నాతండు నప్పుడెఱుంగు
నజము సత్యమునైనది యాత్మయంచు ॥ 44

పరమార్థ వర్ణనము

తే। గీ। స్వప్ననిద్రలులేని సుషుప్తిలేని
నిత్యపరిపూర్ణ ప్రత్యక్కు నేనటన్న
బోధమయదృష్టి గలుగు ప్రబుద్ధునకును
ద్రష్టృదర్శన దృశ్య భేదములు లేవు ॥ 45

తే। గీ। ఆద్యంతములేక మమృతంబు నజమునైన
బ్రహ్మమే నేను చిత్స్వరూపంబు నేను
నిత్యనిర్దుఃఖుడను నేను నిర్మలుండ
నంచు నెఱుంగంగ కేవలు డౌనతండు॥ 46

తే। గీ। పుట్టుకయునులేదు పొలియుటయునులేదు
మోక్షకామి లేడు ముక్తిలేదు
సాధకుండులేడు సాధనయును లేదు
సత్యమిదెయె శ్రుతికి సమ్మతంబు ॥ 47

తే। గీ। సర్వమును నాత్మగాజూచు జ్ఞానిదృష్టి
కఖిలమును మిథ్యగా దోచు నాత్మయొకటె
క్రింద మీదను సందుల గొందులందు
నిండి సర్వత్ర వెలుగొందుచుండు నెపుడు ॥ 48

తే। గీ। చూడబడునది చూచెడి వాడనియెడి
భేదభావంబు యెవనికి విశ్వమందు
తోచ దాతండె నిత్యనిర్దుఃఖుడతడు
మోహశోక భయంబుల బొందదెపుడు ॥ 49

పరమార్థ దర్శనము

తే॥ గీ॥ సర్వమును బ్రహ్మమేయను జ్ఞానదృష్టి
గల్గువానికి యుత్క్రాంతి గలుగ దతడు
క్షయము నొందంగ బ్రారబ్ధ మాత్మమాత్రు
డగుచు వెల్గుచు కేవలు డగుచు నిల్చు ॥ 50

తే॥ గీ॥ ఇదియె పరమార్థ దర్శనం బిదెరహస్య
మిదె యవిద్యా వినిద్రున తెలుప పడని
బోధమయ దృష్టి దీని ప్రబుద్ధుడౌ కదె
పొందనేర్చును యిదియె ప్రబుద్ధమతము ॥ 51

తే॥ గీ॥ శ్రీనివాసుండు హితమతి చెప్పినట్టి
తత్త్వమిది యౌపనిషదంబు త్యక్త చిత్త
దోషులు పఠింప దగినది దొడ్డదైన
బుద్ధిగల మోక్షకామియే పొందు దీని ॥ 52

పరమార్థ దర్శనము. సమాప్తము

శ్రీరామచంద్రార్పణమస్తు

శ్రీరామ కృష్ణ సోదర శ్రీనివాస ప్రణీతము

50

51

52

సహజనిష్ఠ

నా హృ

వలన
నీ సహా

సంశయ
ననుభవి

ఓమ్

శ్రీరామాయనమః

ధ్యానపంచకము

ధరణిజాపతే భువనభూపతే
త్వమసిహృత్పతే హృదయభైవమే ౧

ఓ సీతారమణా! జగత్ప్రభూ! హృదయపరిపాలకా! నా హృదయ ప్రకాశమే నీస్వరూపమై యున్నది.

త్వత్ప్ర వేశతో హృత్తమోఽగలత్
సహజభైవతే లసతిమేహృది ౨

ఓ సీతారమణా! నీవు నా హృదయమును ప్రవేశించుట వలన హృదయమందలి అజ్ఞానమనెడి చీకటినశించినది. నీ సహజప్రకాశమే నాహృదయమునఁ బ్రకాశించుచున్నది.

కరుణయాహితే విగతసంశయ
స్త్వనుభవామిభో విమలచిత్సుఖం ౩

ఓ స్వామీ! నీకరుణచేత (నాస్వరూపమునుగూర్చిన) సంశయము పోఁగొట్టఁబడినవాఁడనై పరిశు మగు చిత్సుఖము ననుభవించు చున్నాను.

[illegible] హృది స్ఫురతి శైవమే
[illegible]ర్భిదా సంవిదాఽగలత్. ౪

[illegible] గురువరశ్రేష్ఠా! హృదయమందిప్పుడు నాయొక్క [illegible]) [illegible] మే స్ఫురించుచున్నది. జ్ఞానముచేత నేననుదానికిని ([illegible]) సర్వమునకును భేదము జారిపోయినది.

మమ హృది స్థిత స్త్వం కృపామయ
స్వ[illegible]సంస్థితాం ఘటయ పూర్ణతాం ౫

([illegible]!) కృపామయుఁడవైన నీవు నా హృదయ [illegible] (ఆత్మానుభూతిని) సహజ నిష్ఠయందు [illegible] పూర్ణత్వమును గలుగ జేయుము

[illegible]యంకృతా భవభయాపహా
శ్రీనివాసనామ్నా ముముక్షుణా ౬

స[illegible]భయమును పోగొట్టునదగు ఈ స్తోత్రము శ్రీనివాసుఁడను ముముక్షువుచేతఁ జేయఁబడినది.

ధ్యానపంచకము
సమాప్తము.

ఓం

సహజనిష్ఠా

ద్రష్టృతాకృత తాను లేకున్నదా
స్వయమసన్యది దృష్టమెట్లగును?
స్వస్వరూపవిత్ తానెన్న దనరూపు
స్వతో భవేత్ ॥౧ దా స్వ ండగును॥ ౧

శ్రోత్రాదీంద్రియ వ్యవహారములును వాగాదుల క్రియలును మనోబుద్ధి చిత్తాహంకారములను అంతఃకరణ చతుష్టయ వ్యవహారములును ప్రాణాదుల చేష్టలును సుషుప్త్యవస్థా సంబంధములగు సుఖిత్వజడత్వాదులును తనకు తెలియఁబడుచున్నవిగదా! తాను చూచువాఁడు కానియెడల ఈ సర్వవ్యవహారములును తనకెట్లు తెలియును?

తాను లేనియెడల చూచుటమాత్ర మెట్లు సంభవించును? కావున ఆత్మ లేదనువారి వాదము నిరాధారమైనది.

ద్రష్టయగు తనయొక్క స్వరూపమేదియని విచారించి తెలిసికొనిన వాఁడు తనయందే నిలకడ గలవాఁడగుచున్నాఁడు.

ద్రష్టృత్వాత్తనుతోఽన్యో
యదితనోఃపృథక్
తనుగతజ్వరా
న్నానుసంజ్వరేత్ ॥ ౨

తనువుకు ద్రష్టయై
తానున్న యెడల
తను తాపమెన్నఁడు
తనకుండబోదు॥ ౨

తెలియఁబడు దానికంటె తెలియువాఁడు వేఱను వివేకజ్ఞానముచేత తెలిసికొనువాఁడగు తాను తెలియఁబడునదగు శరీరముతో కలియక (అనగా తెలియఁబడునదగు శరీరమునకంటె తెలిసికొనువాఁడగు తాను వేఱను నిశ్చయజ్ఞానముతో) తనశరీరము నన్యుని శరీరమును వలె వేఱుగ నెంచుచున్న యెడల శరీరసంబంధములగు తాపములు తన్ను తపింపఁజేయఁజాలవు.

మనస ఆగమా(ఽ)ద్
ద్రష్టా మా స్వయం
పశ్యతో మనః
స్వస్థానాత్ప్రచలేత్ ॥ ౩

మనసుకు ద్రష్టయై
మరువక యున్న
మనసు చలించదు
తనతావు నుండి॥ 3.

మనస్సు, మనస్సుయొక్క వ్యవహారములు తనకు తెలియఁబడుచున్నందున, తాను మనస్సును దాని వ్యవహారములను చూచువాఁడేగాని, మనసుగాని మనోవ్యవహారములతో సంబంధము గలవాఁడుగాని కాదని నిశ్చయించు

కొని తన సహజద్రష్టత్వమును మఱువక మనస్సుతోగాని మనోవ్యవహారములతోఁగాని కలియక వేఱుగ నిలచి, మనస్సుయొక్క రాకపోకలను నిలుకడతో గుర్తించుచున్న యెడల అది తనంతనే నెమ్మదినొందును.

అహమ ఆగమం	నేనను వృత్తిని
పశ్యతస్స్వయం	నిష్ఠతో నరయ
స్వస్థతేఽహ్యహం	నేననునదియె స్వ
పత్తిశ్చ ధ్రువం॥ ౮	స్థానమునఁబడు॥ ౮

(వ్యవహార కాలములయందు సైతము మనస్సుతో కలియక, విలక్షణముగనుండి మనోవ్యవహారములకు ద్రష్టయై యుండఁగల నిలకడ సి ంచిన పిమ్మట నేనను వృత్తికి ద్రష్టయై నిలచి, దానితో కలియక వేఱుగ నున్నవాఁడై ఆయహం వృత్తిని నిలుకడతో గుర్తించు చున్నయెడల అదియు తన స్థానమందే పడిపోవును.

స్వస్యవిస్మృతే	మరపును నిద్రను
స్తమసఆవృతేః	మఱువక యున్న
ద్రష్టృతాఽస్తిచే	రమైన నిలుకడ
ద్భవతిసంతిః॥ ౯	జేకురు నిజము॥ ౯

మనస్సునకును నేనను వృత్తికిని ద్రష్టృత్వము నభ్య సించుకాలమున నేనుద్రష్టననెడి జ్ఞానమును మరచుటగాని

[illegible] నింపును. అట్టిసమయమున తన్నావ [illegible] నిద్రకును ద్రష్టనై నిలచి వానిని నిలు [illegible] రెండింటిల అవిరెండును నశించి మంచి [illegible]

[illegible] ద్రష్టృతబుట్టు నా
[illegible] స్థానము వెదుక
[illegible] స్వ లంబున గల్గు
[illegible] సం తి దనకు॥ ౬

[illegible] స్మృతికిని నిద్రకును, మరుపున [illegible] మీఁదట) నేను ద్రష్టనని వ్యవ [illegible] కారణవృత్తికి ద్రష్టనై యా [illegible] స్వమును ప్రసాదించిన దృశ్యరహిత [illegible] ఉన్కుఁడయని మరపునకును [illegible] స్వముచేత నన్వేషించిన [illegible] వృత్తి, మరపు, నిద్ర, లేని సహజ [illegible] ప్రకాశించుచున్నాఁడు.

[illegible] స్వ తిగని యుచ్చ
[illegible] సం తియందు
[illegible] స్వ తంబడసిన
[illegible] బనిలేనివాఁడు॥ ౭

ద్రష్టయగు తాను ద్రష్టనని వ్యవహరించెడి అంతఃకరణవృత్తిగాక, ఆయంతఃకరణవృత్తికి ద్రష్టృత్వము ననుగ్రహించిన దృక్ స్వరూపాత్మ యని నిశ్చయించి గొప్పనిలుకడతో అందు విశ్రమించి యున్నవానికి అంతకన్న చేయఁదగినది మరేమియును లేదు.

స్వ తేస్వయం	స్వ లంబున నున్న
తిష్ఠతోమునేః	సన్మౌని కెపుడు
సంస్పృతేర్భయం	సంస్పృతిర్భయము; లే
నహికదాచన॥ ౮	శంబైన లేదు॥ ౮

భేదమును భావించుటచే నుత్క్రాంతియు తన్మూలమున మరల దేహధారణమును గలుగుచున్నది. స్వస్వరూపమందు భేదభావనారహితమగు మౌనముతో విశ్రమించి యున్నవానికి ఒకప్పుడును జననమరణ భయములేదు.

సహజసం తే	సహజసం తికి నీ
రయమహాన్క్రమః	సాధనక్రమము
శ్రీనివాసనా	మహి శ్రీనివాసుఁడు
మ్నాప్రచోదితః॥ ౯	మహితమాఁగయనె॥ ౯

స్వస్వరూపమును గూర్చిన సహజనిష్ఠ నభ్యసించుట యందు ఈపద్ధతి చాలమంచిది ఇది శ్రీనివాసునిచేత చెప్పఁబడినది.

కం॥ ఆచార్య పీఠమెక్కిన
యాచార్యుల విశ్వగురుల నాత్మజ్ఞుల నే
నాచార్య సాంప్రదాయుల।
ప్రాచీనుల నేటిగురుల-ప్రస్తుతి సేతున్। 5

కం॥ పరవిద్యను నేర్పిన మ
ద్గురువర్యుని రామకృ -గుణనిధిని సహో
దరుని పదాబ్జంబుల నే।
నిరతము ధ్యానింతుమది పు-నీతము గాగన్॥ 6

ధ్యానము మహాత్మ్యము

ఆ॥ వె॥ స్వానుభవవిధంబు చక్కఁగా వివరించి
జ్ఞాన దార్ఢ్యతకు ప్రధానమైన
వాస్తవికపుదృష్టి వరలుటకై నేడు
పలుకువాడ శ్రుతుల తలపు తీరు॥

ఏమని వచింతు నా స్థితి నెవఁడెఱుంగు
నిరతిశయ నిత్యసుఖమున నిలిచి మౌన
సేంద్రియాతీత సహజాత్మ వృత్తిని గాని
యున్నవాఁడ నిజ స్థితిం గన్న నేను. 15

స్వానుభవపథంబు సచ్ఛిష్యసేవ్యంబు
సద్గురూపదేశ సంగ్రహంబు
శ్రీనివాస హృదయసీమ సంజనితంబు
బోధసారమిది ప్రబుద్ధగీత. 16

ద్వంద్వాతీత స్థితి ప్రకరణము
సమాప్తము
శ్రీరామకృష్ణ సోదరుఁడగు శ్రీనివాసునిచే
రచియింపఁబడినది.

ఓం తత్సత్
ప్రబుద్ధగీత సమాప్తము.

15

16

నిద్రవచ్చుటగాని సంభవించును. అట్టిసమయమున తన్నావరించిన మరపునకును నిద్రకును ద్రష్టయై నిలచి వానిని నిలుకడతో గుర్తించుచున్నయెడల అవిరెండును నశించి మంచి నిలుకడ సిద్ధించును.

ద్రష్టృత్వాకృతోఽ	ద్రష్టృతబుట్టు నా
ర్తించిన్వతః	నము వెదుక
స్వోపధేః తి	స్వ లంబున గల్గు
ర్భవతిచాత్మనః॥ ౬	సం తి దనకు॥ ౬

మనస్సునకును అహంవృత్తికిని నిద్రకును, మరపునకును ద్రష్టృత్వము సాధించిన మీాదట) నేను ద్రష్టనని వ్యవహరించబడి దృశ్యముగు నంతఃకరణవృత్తికి ద్రష్టయై యా యంతఃకరణవృత్తికి ద్రష్టృత్వమును ప్రసాదించిన దృశ్యరహిత దృక్స్వరూపా యుందుచో నొక్కడయని మరపునకును నిద్రకును లోనుగాని సహజద్రష్టృత్వముచేత నన్వేషించిన యెడల మనస్సు, అహంవృత్తి, మరపు, నిద్ర, లేని సహజ దృక్స్వరూపాత్మయందు విశ్రమించుచున్నాఁడు.

దృక్త్వమస్తి కిం	స్వ తిగని యుచ్చ
స్వస్థితేర్ద్వయః	సం తియందు
ప్రోచ్చసంస్థితో	స్వ తంబడసిన
స్వస్వరూపంవినా॥ ౭	బనిలేనివాఁడు॥ ౭

ద్రష్టయగు తాను ద్రష్టనని వ్యవహరించెడి అంతఃకరణవృత్తిగాక, ఆయంతఃకరణవృత్తికి ద్రష్టృత్వము ననుగ్రహించిన దృక్స్వరూపాత్మ యని నిశ్చయించి గొప్పనిలుకడతో అందే విశ్రమించి యున్నవానికి అంతకన్న చేయందగినది మ రేమియును లేదు.

స్వస్థలే స్వయం
తిష్ఠతోమునేః
సంసృతేర్భయం
నహికదాచన॥ ౭

స్వస్థలంబున నున్న
సన్న్యాసి కెపుడు
సంసృతిర్భయము; లే
శంబైన లేదు॥ ౭

భేదమును భావించుటచే నుత్క్రాంతియు తన్మూలమున మరల దేహధారణమును గలుగుచున్నది. స్వస్వరూపమందు భేదభావనారహితమగు మౌనముతో విశ్రమించి యున్నవానికి ఒకప్పుడును జననమరణ భయము లేదు.

సహజసంతతే
రయమహాక్రమః
శ్రీనివాసనా
మ్నాప్రచోదితః॥ ౮

సహజసంతతికి నీ
సాధనక్రమము
మహి శ్రీనివాసుండు
మహితమార్గ మనె॥ ౮

స్వస్వరూపమును గూర్చిన సహజనిష్ఠ నభ్యసించుటయందు ఈపద్ధతి చాలమంచిది ఇది శ్రీనివాసునిచేత చెప్పంబడినది.

స్వ చేతసం నభ్రమచేష్టితం
సోదరంవిదం నౌమితంగురుం॥

సహజనిష్ఠా సమాప్తా
శ్రీరామకృష్ణస్య సోదరేణ
శ్రీనివాసేన విరచితా.

ఓం తత్సత్.

శ్లో॥ వంశేతు పొన్నలూర్ నామ్ని, సంభవా శ్రీమతాంగృహే
రమణాఖ్యస్యయాపత్నీ వివేకవిభవస్యచ॥ ౧

శ్లో॥ కొండూరువంశవారాశే రమ్యతాంశోశ్చయస్యచ
మాతాచ వేంకయాఖ్యస్య సౌహార్ద హృదయాన్వితా॥

శ్లో॥ యుక్తాయుక్త వివేకజ్ఞా ప్ర్యుదారగుణశోభితా
ఆస్తిక్యభావసంయుక్తా వరాసుందరమాంబికా॥ 3

శ్లో॥ లఘుగ్రంథమిమంకర్తుం ముద్రణం స్వయమేవసా
ద్రవ్యం ప్రాదాన్నపృష్టాఽపి బ్రహ్మార్పణమనీషయా॥ ౪

ఓం తత్సత్.

ాంగ్రహే
౧

ఃైచ
మాన్వితా॥

॥ 3

వసా

షయా॥ ౪

123 పేజీలు